News Daily
ఎడిటర్ : B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 03 | సంచిక :206 | ఖమ్మం | శనివారం సెప్టెంబర్ 6, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# ఖైరతాబాద్ గణపతికి దేశంలోనే ప్రత్యేక స్థానం

- ఖైరతాబాద్ గణపతికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక పూజలు
- దేశంలో ఎక్కడా లేనివిధంగా మండపాలకు ఉచిత కరెంట్ అందిస్తున్నామన్న ముఖ్యమంత్రి
- 71 ఏళ్లుగా ఉత్సవాలు నిర్వహిస్తున్న కమిటీకి అభినందనలు
- హైదరాబాద్ మత సామరస్యానికి ప్రతీక అని వ్యాఖ్య
- శనివారం జరగనున్న నిమజ్జనానికి ప్రభుత్వం భారీ ఏర్పాట్లు



దేశంలోనే ఖైరతాబాద్ గణేశుడికి ప్రత్యేక స్థానం ఉందన్నారు సీఎం రేవంత్ రెడ్డి. సెప్టెంబర్ 5న ఖైరతాబాద్ మహాగణపతిని సీఎం రేవంత్ రెడ్డి దర్శించుకున్నారు. గణపతికి హారతి ఇచ్చి ప్రత్యేక పూజలు చేశారు . ఈ సందర్భంగా మాట్లాడిన రేవంత్..సీఎం హోదాలో పూజలు చేయడం ఆనందంగా ఉందన్నారు. ఒక్క అడుగుతో మొదలైన ఖైరతాబాద్ గణేశ్ ఇపుడు ఈ స్థాయికి చేరుకుందన్నారు. 71 సంవత్సరాలుగా ఖైరతాబాద్ వినాయకుడికి ఘనంగా పూజలు జరుగుతున్నాయని చెప్పారు. నగరంలో ఎన్ని విగ్రహాలున్నా ఈ మహాగణపతికి పోటీలేదు..సరిరారు అని అన్నారు. ఎన్ని ఇబ్బందులు వచ్చినా ఖైరతాబాద్ గణేశ్ ఉత్సవ కమిటీ ముందుకెళ్తోందన్నారు రేవంత్. గణేశ్ భక్తుల మనోభావాలు గౌరవించి అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు.

వివరాలు 2లో..



# 6 నెలల్లో ఉప ఎన్నికలు..

## స్పీకర్ నిర్ణయం తీసుకోకపోతే మళ్లీ సుప్రీం కోర్టుకెళ్తాం: కేటీఆర్

### బాన్సువాడలో పోచారం ఓటమి ఖాయం

### ప్రభుత్వంపై ప్రజల నుంచి వ్యతిరేకత పెరిగిందని వ్యాఖ్య

పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో వచ్చే ఆరు నెలల్లో ఉప ఎన్నికలు వస్తాయని, స్పీకర్ నిర్ణయం తీసుకోకపోతే మరోసారి సుప్రీంకోర్టుకు వెళ్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. దీనిపై న్యాయ పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. ఎర్రవల్లి ఫామ్ హౌస్?లో బాన్సువాడ నియోజకవర్గానికి చెందిన పలువురు కాంగ్రెస్ నేతలు, వందలాది మంది కార్యకర్తలు బీఆర్ఎస్?లో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. "వచ్చే ఉప ఎన్నికల్లో బాన్సువాడలో పోచారం శ్రీనివాస్ రెడ్డి ఓడిపోవడం ఖాయం. సుదీర్ఘ రాజకీయ జీవితం తర్వాత ఏ పార్టీలో ఉన్నాడో చెప్పుకోలేని దయనీయ స్థితిలో పోచారం శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు. బీఆర్ఎస్‌లో ఉన్న ప్రతి కార్యకర్త తెలంగాణ తెచ్చిన పార్టీలో ఉన్నామని గర్వంగా చెప్పుకోవచ్చు. పాలన చేతగాని కాంగ్రెస్ నేతలు.. ప్రజలకు క్షమాపణ చెప్పాలి. సీఎం రేవంత్ రెడ్డి పాలనపై దృష్టి పెట్టకుండా కేసీఆర్ పేరును పదే పదే ప్రస్తావిస్తున్నారు. 21 నెలల పాలనలోనే కాంగ్రెస్ ప్రభుత్వం.. ప్రజల నుంచి వ్యతిరేకత మూటగట్టుకున్నది. పదేండ్లు అధికారంలో

వివరాలు 2లో..

# ఇక యూరియా కష్టాలు తీరినట్లే !

## రాష్ట్రానికి 20 వేల మెట్రిక్ టన్నుల యూరియా



పనులు వదులుకుని యూరియా కోసం పడిగాపులు కాసే పరిస్థితి ఇక నుంచి ఉండదని రైతులకు గుడ్ చెప్పారు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. కేంద్రంపై ఒత్తిడి తెచ్చి రాష్ట్రానికి రావాల్సిన యూరియాను సాధించినట్లు శనివారం (సెప్టెంబర్ 05) సమీక్ష సందర్భంగా చెప్పారు. వచ్చే 20 రోజులకు సరిపడా యూరియా సరఫరా చేయాలని కేంద్రాన్ని గట్టిగా

వివరాలు 2లో..



# కేజీ టు పీజీ అని గప్పాలు కొట్టి గద్దె దిగిండ్రు

## పదేండ్లు విద్యావ్యవస్థ అస్తవ్యస్తం

## వాళ్లకు టీచర్లను నియమించాలన్న సోయి లేదు


- ప్రజాప్రభుత్వంలోనే నియామకాలు, ప్రమోషన్లు చక్కదిద్దేందుకే ఆ శాఖ నా దగ్గర పెట్టుకున్నా
- టీచర్లంతా బడుల్లోనే మిడ్ డే మీల్స్ తినాలి
- అప్పుడే ఫుడ్ పాయిజన్ ఘటనలు ఆగుతయ్ ఏటా విదేశాలకు 200 మంది టీచర్లకు స్టడీ టూర్
- విద్యాభివృద్ధితోనేజి
- మూడుసార్లు కేజ్రీవాల్ సీఎం అయ్యారు
- టీచర్లు బాగా పనిచేస్తే రెండో సారి సీఎం అవుతా టీచర్స్ డే వేడుకల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

"నాకు స్వార్థం ఉంది. ఉపాధ్యాయులు బాగా పనిచేస్తే నేను కూడా రెండోసారి ముఖ్యమంత్రి కావాలని అనుకుంటున్నాను. అలాగని 'నేను ఫామ్ హౌస్‌లో పడుకుంటాను... మళ్లీ ముఖ్యమంత్రిగా చేయండి' అని నేను అడగడం లేదు. మీతో పాటే నేను కూడా

వివరాలు 2లో..



# ఉక్రెయిన్ తో శాంతి ఒప్పందం అసాధ్యం



ఉక్రెయిన్- రష్యా మధ్య గత మూడేళ్లుగా యుద్ధం జరుగుతూనే ఉంది. ఈ క్రమంలో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఉక్రెయిన్ తో యుద్ధాన్ని ముగించేందుకు చేస్తున్న శాంతి ఒప్పందం ప్రాక్టికల్ గా సాధ్యం కాదని తేల్చి చెప్పారు. ఈస్టర్న్ ఎకనామిక్ ఫోరమ్

వివరాలు 2లో..

# వినాయకుడి మండపం వద్ద రగడ..

## మంత్రి కోమటిరెడ్డి ప్రసంగాన్ని అడ్డుకున్న బీజేపీ.. ఉద్రిక్తత

- నల్గొండలో వినాయక మండపం వద్ద తీవ్ర ఉద్రిక్తత
- మంత్రి కోమటిరెడ్డి రాజకీయ ప్రసంగంపై బీజేపీ అభ్యంతరం
- కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తల మధ్య తోపులాట, వాగ్వాదం
- రంగంలోకి దిగిన పోలీసులు, పరిస్థితిని అదుపులోకి తెచ్చే ప్రయత్నం
- బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి అరెస్ట్
- పోలీసుల తీరుపై బీజేపీ నేతల తీవ్ర ఆగ్రహం

వివరాలు 2లో..



# ఉపరాష్ట్రపతి పదవి రాజకీయ సంస్థ కాదు

## ఇండియా కూటమి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డి



- ఉపరాష్ట్రపతి పదవి ఉన్నతమైన రాజ్యాంగబద్ధమైనది
- అది సాధారణ రాజకీయ సంస్థ కాదని స్పష్టీకరణ
- ఆ పదవిలో ఉండేవారికి న్యాయమూర్తి లక్షణాలుండాలి
- తన గెలుపుపై పూర్తి విశ్వాసం ఉందన్న సుదర్శన్ రెడ్డి
- ఎన్నికల్లో ఏ పార్టీ విప్ జారీ చేయలేదని వెల్లడి
- పలు పార్టీలు, స్వతంత్రులు బేషరతు మద్దతు ప్రకటించారు

వివరాలు 2లో..

# హైదరాబాద్ లో గణేష్ నిమజ్జనానికి ఏర్పాట్లు పూర్తి..

## 29 వేల మంది పోలీసులతో సెక్యూరిటీ



హైదరాబాద్ లో శనివారం ( సెప్టెంబర్ 6 ) గణేష్ నిమజ్జనం ఘనంగా జరగనున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో గణేష్ నిమజ్జనం గురించి ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు

వివరాలు 2లో..

# భారత్, రష్యాల్ని చైనాకు కోల్పోయాం..

- ట్రూత్ సోషల్ లో ట్రంప్ ఆసక్తికర పోస్ట్
- ఇండియా, రష్యా, చైనాలు సుదీర్ఘకాలం వర్ధిల్లాలని వ్యంగ్యం
- మూడు దేశాల అధినేతల ఫొటోను షేర్ చేసిన ట్రంప్



అమెరికా : అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి విదేశాల పై అక్కసు వెళ్లగక్కుతున్న డొనాల్ ట్రంప్ ఇదే క్రమంలో వీసాలు, గ్రీన్ కార్డుల పై ఆంక్షలు, వలసల బహిష్కరణలు, సుంకాల మోతలు ఇలా రకరకాలుగా రెచ్చిపోతున్నారు. ఇదే క్రమంలో రష్యా చమురు కొంటున్నారనే కారణం చూపుతూ భారత్ పై ఎన్నడూ లేనంతగా 50 శాతం సుంకాల మోత మోగించారు. దీంతో భారత్ కచ్చితంగా దారికి వస్తుందని

వివరాలు 2లో..




ఖైరతాబాద్ గణేశుడిని ఎక్కించిన టస్కర్ 26 టైర్లతో 75 అడుగుల పొడవు, 11 అడుగుల వెడల్పు ఉంటుంది. 200 టన్నుల బరువును అలవోకగా ఎత్తగల సామర్థ్యం దీని సొంతం. శుక్రవారం అర్ధరాత్రి టస్కర్‌పై విగ్రహాన్ని కూర్చోబెట్టే వెల్డింగ్ పనులు మొదలుపెట్టారు. తెల్లవారుజాములోపే ఈ పనులు కంప్లీట్ చేసి భారీ గణనాథుడిని టస్కర్‌పైకి ఎక్కించారు. తర్వాత మండపంలో ఎలాంటి బేస్‌గడ్డర్స్‌ఉన్నాయో..అదే సైజ్‌లో టష్కర్‌పై ఐరన్ గడ్డర్స్ తో వెల్డింగ్ చేశారు. టస్కర్‌పై కూర్చోబెట్టిన తర్వాత కదలకుండా వెల్డింగ్ చేశారు. వెల్డర్ నాగబాబు ఆధ్వర్యంలో 20 మంది కార్మికులు పనులను విజయవంతంగా పూర్తి చేశారు. ఐరన్ స్తంభాలతో

వివరాలు 2లో..



# ఆల్ టైం రికార్డ్..

## హైదరాబాద్‌లో రూ. 2.32 కోట్లు పలికిన వినాయకుడి లడ్డూ

- హైదరాబాద్‌లో రికార్డు స్థాయిలో పలికిన గణేశ్ లడ్డూ ధర
- బండ్లగూడ కీర్తి రిచ్మండ్ విల్లాస్‌లో జరిగిన వేలంపాట
- ఏకంగా రూ. 2.32 కోట్లకు లడ్డూను దక్కించుకున్న భక్తులు
- గతేడాది నమోదైన రూ. 1.87 కోట్ల రికార్డు బద్దలు

వివరాలు 2లో..

# హైదరాబాద్ లో గణేష్ నిమజ్జనానికి ఏర్పాట్లు పూర్తి..

- మొదటి పేజి తరువాయి

హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్. శనివారం ఉదయం 6 గంటల నుండి ఖైరతాబాద్ వినాయకుని నిమర్జనం మొదలౌతుందని.. నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని అన్నారు. నిమజ్జనం కోసం 29 వేల మంది పోలీసులు అందుబాటులో ఉన్నారని అన్నారు. సిటీ పోలీసులు 20 వేల మంది, జిల్లాల నుంచి వచ్చిన పోలీసులు 9 వేల మంది అందుబాటులో ఉన్నారని అన్నారు. గతంలో వర్షం పడ్డ సమయంలో జనాన్ని కంట్రోల్ చేయలేక ఆరుగురు మృత్యువాత పడ్డారని.. ఈసారి అలంటి ఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామని అన్నారు. ఎన్టీఆర్ మార్గ్, పీపుల్స్ ప్లాజా వద్ద నిమర్జనం చేయటానికి క్రేన్లు ఏర్పాటు చేశామని.. గణేష్ మండపాల దగ్గర స్థానిక పోలీసుల సలహాలను పాటించాలని అన్నారు. గురువారం రాత్రి ఒక వినాయక విగ్రహం ఎత్తుగా ఉండటం వల్ల 6 గంటల వరకు ట్రాఫిక్ ఇబ్బంది కలిగిందని అన్నారు. విగ్రహాల ఎత్తుల ప్రకారం స్థానిక పోలీసు అధికారులతో కలిసి రూట్ మ్యాప్ తయారుచేశామని అన్నారు.
సౌండ్ పొల్యూషన్ వల్ల ప్రజలకు ఇబ్బంది కలుగుతోందని.. తద్వారా మరణాలు సంభవిస్తున్నాయని అన్నారు. ఈ క్రమంలో భాగ్యనగర్ ఉత్సవ సమితితో మాట్లాడి డీజే సౌండ్స్ పై నిషేధం విధించామని అన్నారు. జిహెచ్ఎంసీతో కలిసి రోడ్ల మరమ్మత్తులు చేస్తున్నామని.. ట్రాఫిక్ సమస్యలు కలుగకుండా రూట్ డైవర్షన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు సీవీ ఆనంద్. ఇవాళ్టి నుంచి ఖైరతాబాద్ వినాయకుడి శోభాయాత్రకు ఏర్పాటు సిద్ధం చేస్తున్నామని అన్నారు. హుస్సేన్ సాగర్ లో 50 వేల విగ్రహాల వరకు నిమజ్జనం జరిగే అవకాశం ఉందని అన్నారు సీపీ సీవీ ఆనంద్.

## ఉపరాష్ట్రపతి పదవి రాజకీయ సంస్థ కాదు

ఉపరాష్ట్రపతి పదవి సాధారణ రాజకీయ ఉద్యోగం కాదని, అది ఉన్నతమైన రాజ్యాంగబద్ధమైన పదవి అని ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి అన్నారు. ఆ పదవిలో కూర్చునే వ్యక్తికి న్యాయమూర్తికి ఉండాల్సిన లక్షణాలైన నిష్పక్షపాతం, హేతుబద్ధత, న్యాయమైన వైఖరి తప్పనిసరిగా ఉండాలని ఆయన స్పష్టం చేశారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం గౌహతిలో ఆయన మీడియాతో మాట్లాడారు. "ఉపరాష్ట్రపతి కార్యాలయాన్ని రోజువారీ రాజకీయాలతో ముడిపెట్టి చూడకూడదు. మాటల్లో, చేతల్లో, పనుల్లో నిష్పక్షపాతంగా, న్యాయంగా వ్యవహరించే గుణం ఆ పదవికి అవసరం. ఉపరాష్ట్రపతి పదవిపై నాకు ఉన్న అవగాహన ఇదే" అని సుదర్శన్ రెడ్డి వివరించారు. సెప్టెంబర్ 9న జరగనున్న ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఇండియా కూటమి ఉమ్మడి అభ్యర్థిగా ఆయన బరిలో ఉన్నారు. అయితే, మాజీ ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్ పదవీకాలం ముగియకముందే రాజీనామా చేయడంపై వ్యాఖ్యానించేందుకు ఆయన నిరాకరించారు.
ఈ సందర్భంగా తన గెలుపుపై సుదర్శన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఏ పార్టీ కూడా తమ ఎంపీలకు విప్ జారీ చేసే అవకాశం లేదని, సభ్యులు తమ అంతరాత్మ ప్రబోధం మేరకు ఓటు వేయవచ్చని గుర్తుచేశారు. "పార్లమెంటు సభ్యులు, మీడియా, పౌర సమాజం, మేధావులు, రచయితలు, సాంస్కృతిక రంగ ప్రముఖుల నుంచి నాకు లభిస్తున్న స్పందన చూస్తుంటే నా గెలుపు ఖాయమనిపిస్తోంది" అని ఆయన అన్నారు. తన అభ్యర్థిత్వం ప్రకటించిన ఒక్క రోజులోనే ఆమ్ ఆద్మీ పార్టీతో పాటు పలువురు స్వతంత్రులు బేషరతుగా మద్దతు తెలిపారని పేర్కొన్నారు. భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) పాత్ర గురించి మాట్లాడుతూ, స్వేచ్ఛాయుతమైన, నిష్పక్షపాతమైన ఎన్నికల నిర్వహణలో కీలకపాత్ర పోషించే రాజ్యాంగబద్ధమైన స్వయంప్రతిపత్తి గల సంస్థ అని కొనియాడారు. కులం, మతం, వర్గం, లింగం పేరుతో ఏ ఒక్కరినీ ఎన్నికల ప్రక్రియకు దూరం చేసేందుకు వీల్లేదని అన్నారు. ఓటర్ల జాబితాలో కులం, మతం ప్రస్తావన ఉండకపోవడమే దాని నిష్పక్షపాతానికి నిదర్శనమని తెలిపారు. ఉపాధ్యాయ దినోత్సవం వంటి శుభ సందర్భంలో, తాను గతంలో పనిచేసిన కర్మభూమి అయిన అసోంకు రావడం గౌరవంగా భావిస్తున్నానని పేర్కొన్నారు.

## హైదరాబాద్‌లో రూ. 2.32 కోట్లు పలికిన వినాయకుడి లడ్డూ

తెలుగు రాష్ట్రాల్లో గణేశ్ నిమజ్జన వేడుకలు ఉత్సాహంగా సాగుతుండగా, లడ్డూల వేలంపాటలో కొత్త రికార్డులు నమోదవుతున్నాయి. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీర్తి రిచ్మండ్ విల్లాస్‌లో నిర్వహించిన వేలంపాటలో గణపతి లడ్డూ ఏకంగా రూ. 2.32 కోట్లకు అమ్ముడుపోయింది. శుక్రవారం జరిగిన ఈ వేలంపాటలో గత ఏడాది రికార్డును తిరగరాస్తూ ఈ భారీ ధర పలికింది.
కీర్తి రిచ్మండ్ విల్లాస్ కమ్యూనిటీలో వినాయక నవరాత్రులను ప్రతి ఏటా ఘనంగా నిర్వహిస్తారు. వేడుకల్లో భాగంగా నిమజ్జనానికి ముందు లడ్డూ వేలం వేయడం ఇక్కడ ఆనవాయితీగా వస్తోంది. ఈ ఏడాది జరిగిన వేలంలో లడ్డూను రూ. 2 కోట్ల 31 లక్షల 95 వేలు వెచ్చించి దక్కించుకున్నారు. ఈ భారీ మొత్తం నగరంలోని ఓ కమ్యూనిటీలో పలికిన అత్యధిక ధరగా నిలిచింది. గతేడాది ఇదే కమ్యూనిటీలో నిర్వహించిన వేలంలో లడ్డూ ధర రూ. 1.87 కోట్లు పలకగా, ఈసారి ఆ రికార్డును బద్దలు కొడుతూ సుమారు రూ. 45 లక్షలకు పైగా అధికంగా ధర పలకడం విశేషం. తెలుగు రాష్ట్రాల్లో గణేశ్ శోభాయాత్రలు, లడ్డూ వేలంపాటలు ఉత్సాహంగా జరుగుతున్న వేళ, ఈ రికార్డు ధర అందరి దృష్టిని ఆకర్షిస్తోంది.

## ఖైరతాబాద్ బడా గణేశ్ శోభాయాత్ర

మొదటి పేజీ తరువాయి

బలమైన బేస్‌ను ఏర్పాటు చేసి, విగ్రహాన్ని సురక్షితంగా హుస్సేన్ సాగర్ తీరంలోని నాలుగో నంబర్ క్రేన్ వద్దకు తరలించేందుకు సిద్ధం చేశారు. అబిడ్స్?కు చెందిన పూల కళాకారులతో టస్కర్‌ను అందంగా అలంకరించారు. ఈ పనులతో పాటు షెడ్డు తొలగింపు పనులు కూడా కొనసాగుతున్నాయి.

**ఏ రూట్‌లో వెళ్తుందంటే..**

గణేశ్ మండపం నుంచి ఉదయం 6 గంటలకు గణనాథుని శోభాయాత్ర ప్రారంభం కానున్నది. మధ్యాహ్నం 1:30 గంటల నుంచి 2 గంటల మధ్య నిమజ్జనం పూర్తి చేస్తామని పోలీసులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ శోభాయాత్ర సెన్సేషన్ ?థియేటర్ ?నుంచి ఇక్బాల్ మినార్, సైఫాబాద్ ఓల్డ్ ?పీఎస్, టెలిఫోం? భవన్, తెలుగు తల్లి ఫ్లైఓవర్ పక్క నుంచి, సెక్రటేరియేట్ మీదుగా సాగి..ఎన్టీఆర్ గార్డెన్? ఎదురుగా ఉన్న నాలుగో నంబర్ క్రేన్ వద్ద నిమజ్జనం కానున్నది. హుస్సేన్ సాగర్ చుట్టూ మొత్తం 20 క్రేన్లను జీహెచ్ఎంసీ ఏర్పాటు చేసింది. అందులో ఒకటి బాహుబలి క్రేన్. ఎన్టీఆర్ మార్గ్‌లో నాలుగో నంబర్ స్టాండులో అక్కడే ఖైరతాబాద్ గణేశుడిని నిమజ్జనం చేస్తారు.

## ఖైరతాబాద్ గణపతికి దేశంలోనే ప్రత్యేక స్థానం

- మొదటి పేజి తరువాయి

దేశంలో ఎక్కడా లేని విధంగా మన దగ్గరే ఘనంగా పూజలు జరుగుతాయన్నారు. నగరంలో లక్షా 40 వేల విగ్రహాలను ప్రతిష్టించారని చెప్పారు. ఎక్కడా లేని విధంగా గణపతి మండపాలకు ఉచిత విద్యుత్ ను అందిస్తున్నామని చెప్పారు రేవంత్.
సెప్టెంబర్ 6న ఉదయం 6గంటలకు ఖైరతాబాద్ మహా గణేశు శోభాయాత్ర ప్రారంభం కానుంది. ఇందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను అధికారులు ఏర్పాట్లు చేశారు. మహాగణపతి శోభాయాత్రను చేసేందుకు భక్తులు భారీగా తరలిరానుండంతో భారీ భద్రతను ఏర్పాటు చేస్తున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. మధ్యాహ్నం ఒంటి గంటలోపు మహాగణపతి నిమజ్జనాన్ని పూర్తి చేసేలా అధికారులు ప్లాన్ చేస్తున్నారు. మహాగణపతి ట్యాంక్ బండ్ లోని క్రేన్ నంబర్ 4 దగ్గర నిమజ్జనం చేయనున్నారు.

# కేజీ టు పీజీ అని గప్పాలు కొట్టి గద్దె దిగిండ్రు

- మొదటి పేజి తరువాయి

కష్టపడతాను" అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని మాదాపూర్ శిల్పకళా వేదికలో నిర్వహించిన గురుపూజోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, విద్యారంగాన్ని గత ప్రభుత్వం వ్యాపారంగా మార్చుకుందని విమర్శించారు. గత ప్రభుత్వంలో నూతన నియామకాలు లేవని ఆరోపించారు. గొప్ప చరిత్ర కలిగిన ఉస్మానియా విశ్వవిద్యాలయం మూతపడే పరిస్థితి వచ్చిందని విమర్శించారు. గురుపూజోత్సవానికి రావడం చాలా సంతోషంగా ఉందని ముఖ్యమంత్రి అన్నారు. విద్యాశాఖ అత్యంత ప్రాధాన్యతతో కూడుకున్నదని, విద్యాశాఖను స్వయంగా పర్యవేక్షిస్తూ ప్రతి సమస్యను పరిష్కరిస్తున్నామని అన్నారు. విద్యాశాఖలో ఎన్నో సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. తెలంగాణకు నూతన విద్యా విధానం కావాలని వ్యాఖ్యానించారు. ప్రభుత్వ పాఠశాలల్లోనూ నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతులు బోధిస్తున్నట్లు చెప్పారు. ప్రైవేటు, కార్పొరేట్ స్కూళ్ల కంటే నాణ్యమైన విద్యను అందిస్తామని అందరం ప్రతిజ్ఞ చేద్దామని అన్నారు. ప్రతి సంవత్సరం 200 మంది ఉపాధ్యాయులను విదేశాలకు పంపించి అక్కడి విద్యా విధానాన్ని అధ్యయనం చేసేలా ప్రోత్సహిద్దామని ఆయన అన్నారు. ఢిల్లీలో కేజ్రీవాల్ రెండోసారి అధికారంలోకి రావడానికి ఆయన చేసిన విద్యాభివృద్ధే కారణమని వ్యాఖ్యానించారు. నేను కూడా విద్యాభివృద్ధి కోసం ఉపాధ్యాయులు ఎక్కడకు రమ్మంటే అక్కడకు వస్తానని హామీ ఇచ్చారు. మట్టిలో మాణిక్యాలను వెలికి తీయాలని ముఖ్యమంత్రి అన్నారు. చాలాచోట్ల కేజీ టు పీజీ ఉచిత విద్య అందడం లేదని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉపాధ్యాయులు క్రియాశీలక పాత్ర పోషించారని కొనియాడారు. ప్రతి గ్రామానికి జై తెలంగాణ నినాదాన్ని చేరవేసింది ఉపాధ్యాయులే అన్నారు. జయజయహే తెలంగాణ గీతాన్ని ఆలపించేలా చేశారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుని తాను ఈ స్థాయికి వచ్చానని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. గతంలో గురుపూజోత్సవం జరిగిందా? అందులో ముఖ్యమంత్రి పాల్గొన్నారా? అని ప్రశ్నించారు .తెలంగాణ పునర్నిర్మాణంలో ఉపాధ్యాయుల సహకారం కావాలని పిలుపునిచ్చారు. ఉపాధ్యాయులు పిల్లలతో కలిసి మధ్యాహ్న భోజనం చేయాలని సూచించారు. ప్రైవేటు స్కూళ్ల టీచర్ల కంటే ప్రభుత్వ టీచర్లకు నైపుణ్యం ఎక్కువ అని వ్యాఖ్యానించారు.

# ఇక యూరియా కష్టాలు తీరినట్లే !

- మొదటి పేజి తరువాయి

కోరినట్లు చెప్పిన మంత్రి.. తెలంగాణ అవసరాలకు అనుగుణంగా రాష్ట్రానికి యూరియా వచ్చినట్లు తెలిపారు. శనివారం (సెప్టెంబర్ 05) రాష్ట్రానికి 11 వేల181 మెట్రిక్ టన్నుల యూరియా చేరిందని మంత్రి తుమ్మల తెలిపారు. (సెప్టెంబర్ 06) మరో 9 వేల 39 మెట్రిక్ టన్నులు రానుందని సమీక్ష సందర్భంగా చెప్పారు. అదే విధంగా - వచ్చే 20 రోజులకు సరిపడా.. రోజుకు 10 వేల మెట్రిక్ టన్నుల చొప్పున యూరియాను రాష్ట్రానికి సరఫరా చేయాల్సిందిగా కేంద్రాన్ని గట్టిగా కోరినట్లు తెలిపారు.

**రైతు వేదికల వద్ద అదనపు సేల్ కౌంటర్ల:**

- యూరియా సరఫరా పెరుగుతున్న క్రమంలో రైతు వేదికల వద్ద అదనపు యూరియా సేల్ కౌంటర్లు ఏర్పాటు చేయాల్సిందిగా అధికారులను ఆదేశించారు మంత్రి తుమ్మల. సెప్టెంబర్ నెలలో గత నాలుగు రోజులలో రాష్ట్రానికి 28 వేల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా అయినట్లు తెలిపారు. రైతులకు ఎరువులు సులభంగా అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు మంత్రి. ఇప్పటికే కొన్ని చోట్ల ప్రయోగాత్మకంగా చేపట్టిన పంపిణీ విధానం సత్ఫలితాలు ఇస్తుండటంతో రాష్ట్ర వ్యాప్తంగా రైతు వేదికల వద్ద అదనపు యూరియా సేల్ కౌంటర్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది.

ఒకరోజు ముందుగానే టోకెన్లు:

మండలానికి ఒకటి లేదా రెండు %ూాజూ% మాత్రమే ఉన్న ప్రాంతాలలో రైతు వేదికలను వాడుకొని గ్రామాల వారీగా, పాస్ పుస్తకాల ఆధారంగా ఒక రోజు ముందుగానే టోకెన్లు జారీ చేసి రైతులకు ఎరువులు అందించే విధంగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ముందుగానే టోకెన్లు ఇవ్వడం ద్వారా రైతులు ఇబ్బందులు లేకుండా యూరియా పొందగలుగుతున్నారని మంత్రి తెలిపారు.
ఈ పంపిణీ ప్రక్రియలో ఎక్కడా అవకతవకలు జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఇప్పటికే ఆదేశాలు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. కోఆపరేటివ్, మార్క్‌ఫెడ్ అధికారులతో సమన్వయం చేసుకొని అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించామని తెలిపారు. పోలీస్, విజిలెన్స్ విభాగాలతో కూడిన పర్యవేక్షణ వలన ఎక్కడా బ్లాక్ మార్కెటింగ్ జరగకుండా చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు.
ఢిల్లీ పర్యటనలో రాష్ట్రంలో యూరియా పరిస్థితులను కేంద్ర మంత్రులు, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వానాకాలం సాగు విస్తారంగా సాగుతున్న ప్రస్తుత సమయంలో రైతులు యూరియా ఎరువుల కొరతను ఎదుర్కొంటున్నారని మంత్రి సోదాహరణంగా వివరించి, వచ్చే 20 రోజుల్లో 2 లక్షల మెట్రిక్ టన్నులు సరఫరా చేయాలని గట్టిగా కోరారు. దీనిపై కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి, తూర్పు తీరంలోని వివిధ నౌకాశ్రయాలకు రానున్న నాలుగు దిగుమతి నౌకల నుండి తెలంగాణ రాష్ట్రానికి అవసరమైన యూరియా కేటాయించేందుకు అంగీకరించింది. ఈ నిర్ణయం వల్ల రైతులు ప్రస్తుత పంట దశలో సకాలంలో ఎరువులు పొందగలుగుతారని మంత్రి వెల్లడించారు.

**అదనపు యూరియా సరఫరాకు కేంద్రం అంగీకారం:**

దిగుమతి సరఫరా కాకుండా, %=ఖీజూ% మూత పడటంతో కేంద్రం దేశీయ తయారీ యూనిట్ల నుండి కూడా అదనంగా 30,000 మెట్రిక్ టన్నుల యూరియాను తెలంగాణ రాష్ట్రానికి కేటాయించడానికి కేంద్రం అంగీకరించినట్లు తెలిపారు. దీని వలన రాష్ట్రంలో ఎరువుల సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా ఉంటుందని మంత్రి తుమ్మల గారు స్పష్టం చేశారు. అంతేకాకుండా, రామగుండం %=ఖీజూ% ఎరువుల కర్మాగారం నిలిచిపోయిన కారణంగా రాష్ట్ర రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిగణలోనికి తీసుకొని వెంటనే ఉత్పత్తి ఆరంభించేలా చర్యలకు ఉపక్రమించాలని కేంద్ర మంత్రులను కోరడం జరిగింది. దీనిపై కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుని వచ్చే 3,4 రోజుల్లో యూనిట్ తిరిగి కార్యకలాపాలు ప్రారంభించేలా చర్యలు చేపడతామని హామీ ఇచ్చిందని ఆయన తెలిపారు. ఈ పరిణామాలతో తెలంగాణలో ఎరువుల లభ్యత మరింత మెరుగుపడుతుందని మంత్రి పేర్కొన్నారు. ఈ రోజు (శనివారం సెప్టెంబర్ 05) రాష్ట్రానికి %+ాఖీజ,ఖ్రూ,జ×ూ%- కరాయికల్, %జ×ూ%-కాకినాడ కంపెనీల ద్వారా 11,181 మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రంలోని రైల్వే రేక్ పాయింట్లయిన కరీంనగర్, మిర్యాలగూడ, వరంగల్, పెద్దపల్లి ప్రాంతాలకు చేరిందని తెలిపారు. ఆదివారం మరో 9,039 మెట్రిక్ టన్నులు %వీఖీ, ఖ=×దీఎజూ, జ×ూ%-క్రిష్ణపట్నం కంపెనీల
నుండి వరంగల్, సనత్ నగర్, కరీంనగర్ రైల్వే రేక్ పాయింట్లకు చేరనున్నాయని మంత్రి తెలిపారు. సెప్టెంబర్ నెలలో కేవలం నాలుగు రోజుల్లోనే రాష్ట్రానికి 28,000 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా అయిందని ఆయన వివరించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 8,20,112 మెట్రిక్ టన్నుల యూరియా విక్రయాలు జరిగాయని, గత సంవత్సరం ఇదే సమయానికి 7,75,157 మెట్రిక్ టన్నుల అమ్మకాలు మాత్రమే జరిగాయని స్పష్టం చేశారు. నిన్న ఢిల్లీలో కేబినేట్ సెక్రటరీని కలసి వచ్చే 20 రోజుల్లో రోజుకు కనీసం 10,000 మెట్రిక్ టన్నుల చొప్పున 2 లక్షల మెట్రిక్ టన్నులు రాష్ట్రానికి సరఫరా చేయాలని గట్టిగా కోరినట్లు వివరించారు.
రైతులు అవసరం మేరకే యూరియా కొనుగోలు చేయాలని, ఒకేసారి అధిక మొత్తంలో నిల్వ చేసుకోవద్దని మంత్రి విజ్ఞప్తి చేశారు. యూరియా సరఫరా వేగవంతం చేయాలని కేంద్రాన్ని వరుసగా విజ్ఞప్తి చేస్తున్నామని, రాష్ట్రంలో ఎరువుల కొరత లేకుండా రైతులకు సకాలంలో ఎరువులు అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతోందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు స్పష్టం చేశారు.

# 6 నెలల్లో ఉప ఎన్నికలు..

- మొదటి పేజి తరువాయి

ఉండి రూ.2.80 లక్షల కోట్లు అప్పు చేస్తే.. 21 నెలల కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే రూ.2.20 లక్షల కోట్ల కంటే ఎక్కువ అప్పు చేసింది. అయినప్పటికీ ఒక్క సంక్షేమ పథకం, అభివృద్ధి చేసిన దాఖలాల్లేవు"అని కేటీఆర్ విమర్శించారు.

**యూరియా సంక్షోభం వెనుక కుట్ర**

యూరియా సంక్షోభం వెనుక కుట్ర ఉందని, పంటల కొనుగోళ్లు, బోనస్‌లు ఎగవేయడానికే ప్రభుత్వం కావాలని సరఫరా చేయడం లేదని కేటీఆర్ ఆరోపించారు. "దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా నిలిచిన తెలంగాణను బంగారు పల్లెంలో పెట్టి కాంగ్రెస్ చేతికి అందిస్తే.. నాశనం చేస్తున్నది. ఎన్నికల టైమ్?లో ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదు. మేము తీసుకొచ్చిన పథకాలూ,
కార్యక్రమాల అమలులో విఫలం అయ్యారు. దీనికి బాధ్యత వహిస్తూ రాష్ట్ర ప్రజలకు సీఎం క్షమాపణ చెప్పాలి"అని కేటీఆర్ డిమాండ్ చేశారు. బాన్సువాడ ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, మాజీ ఎంపీపీ వల్లేపల్లి శ్రీనివాస్, పలువురు బీఆర్ఎస్?లో చేరారు. కాగా, ఎర్రవల్లి ఫామ్ హౌస్?లో కేసీఆర్ శుక్రవారం గణపతి హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కేటీఆర్, కొత్త ప్రభాకర్ రెడ్డి, కౌశిక్ రెడ్డి పాల్గొన్నారు.

# ఉక్రెయిన్ తో శాంతి ఒప్పందం అసాధ్యం

మొదటి పేజీ తరువాయి

ఈవెంట్ కు హాజరైన పుతిన్ ఈ వ్యాఖ్యలు చేశారు. శాంతి చర్చల కోసం ఉక్రెయిన్ ముందుకొస్తోందని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ తనతో సమావేశం అయ్యేందుకు సిద్ధంగా ఉన్నారని కానీ, ఇరు దేశాల మధ్య శాంతి చర్చలు ప్రాక్టికల్ గా సాధ్యం కావని పుతిన్ కీలక వ్యాఖ్యలు చేశారు. మరో వైపు ఉక్రెయిన్- రష్యా మధ్య శాంతి చర్చలను సఫలీకృతం చేసేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రయత్నిస్తున్నారు. ఈ మేరకు రష్యా పై ట్రంప్ ఒత్తిడి తెస్తున్నారు. రష్యా పై అధిక మొత్తంలో టారిఫ్ లు అమెరికా విధిస్తుందని ట్రంప్ హెచ్చరిస్తున్నారు. అయితే పుతిన్ మాత్రం ట్రంప్ మాటలను ఏమాత్రం లెక్కచేయకుండా ఉక్రెయిన్ పై దాడులను కొనసాగిస్తూనే ఉన్నారు. ఉక్రెయిన్ తో శాంతి చర్చలు సాధ్యం కావని పుతిన్ చెబుతున్నారు. కీలకమైన సమస్యల పై ఉక్రెయిన్ తో ఏకీభవించలేమని, టెక్నికల్ ఇబ్బందులు కూడా ఉన్నాయని తెలిపారు. ఉక్రెయిన్ లో ప్రస్తుతం ఆర్మీ చట్టం అమల్లో ఉంది. ఈ చట్టం అమల్లో ఉన్నప్పుడు సరిహద్దు దేశాలతో ఒప్పందాలు చేసుకునేందుకు వీలు లేదని తెలిపారు. ఒకవేళ మార్షియల్ లా ను ఎత్తివేస్తే వెంటనే అధ్యక్ష ఎన్నికలు నిర్వహించాలని పుతిన్ స్పష్టం చేశారు. అయితే రష్యాతో శాంతి ఒప్పందం చేసుకునేందుకు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ పలు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ ఇటీవల ప్రధాని నరేంద్ర మోదీ తో ఫోన్ లో మాట్లాడారు. రష్యా యుద్ధం తీరును ప్రధాని మోదీ కి వివరించారు. రష్యాతో చర్చలు జరిపేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు
మోదీ కి జెలెన్ స్కీ వివరించారు. ప్రధాని మోదీ సైతం ఉక్రెయిన్ కు పూర్తి మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు. ఉక్రెయిన్ లో శాంతిని నెలకొల్పేందుకు తమవంతు కృషి చేస్తామని ప్రధాని మోదీ జెలెన్ స్కీకు హామీ ఇచ్చారు. అనంతరం చైనా లోని తియాంజిన్ వేదికగా జరిగిన ఎస్సీఓ సమావేశంలో రష్యా, భారత్ పాల్గొన్నాయి. ఈ సమావేశంలో పుతిన్ కారులోనే మోదీతో దాదాపు 45 నిమిషాల పాటు సంభాషించారు. ఈ భేటీలో అమెరికా టారిఫ్ లు, ఉక్రెయిన్ యుద్ధం, తదితర సమస్యలపై చర్చించినట్లు తెలుస్తోంది.

## భారత్, రష్యాల్ని చైనాకు కోల్పోయాం..

మొదటి పేజీ తరువాయి

లెక్కలేసుకున్న ట్రంప్ కు మోదీ గట్టిగానే షాకిచ్చారు. సుంకాల మోత ఎదుర్కొకపోయినా అమెరికాకు బద్ధ శత్రువులైన చైనా అధ్యక్షుడు షీ జిన్ పింగ్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమీర్ పుతిన్ తో మోదీ జట్టు కట్టారు. తాజాగా చైనాలో జరిగిన షాంఘై సహకార సమాఖ్య (ఎస్సీవో) సదస్సు సందర్భంగా పుతిన్, జిన్ పింగ్ లతో కలిసి మోదీ కనిపించడం, ముగ్గురూ నవ్వులు చిందిస్తూ ఫొటో లకు ఫోజులు ఇవ్వడం ట్రంప్ కు భారీ షాకిచ్చాయి. దీని పై వెంటనే స్పందించని ట్రంప్ ఇప్పుడు అదే ఫొటో షేర్ చేస్తూ తన అక్కసు వెళ్ళగక్కారు. అమెరికా భారతదేశం, రష్యాలను చీకటి చైనా కు కోల్పోయింది అంటూ డొనాల్డ్ ట్రంప్ ఇవాళ వ్యాఖ్యానించారు. అమెరికా, భారత్ సంబంధాలు అట్టడుగు స్థాయికి చేరుకుంటున్నాయని తెలిపే విధంగా ఈ వ్యాఖ్య చేశారు. మనం భారతదేశం , రష్యాలను అత్యంత లో తైన, చీకటి చైనా చేతిలోకి కోల్పోయినట్లు కనిపిస్తోందని ట్రంప్ తెలిపారు. వారికి కలిసి సుదీర్ఘమైన, సంపన్నమైన భవిష్యత్తు ఉండాలని కోరుకుంటున్నట్లు తన ట్రూత్ సోషల్ పోస్ట్‌లో తెలిపారు. దీంతో పాటు టియాంజిన్ భేటీలో పుతిన్ , జిన్ పింగ్ లతో కలిసి ప్రధాని మోదీ కనిపించిన చిత్రాన్ని కూడా షేర్ చేశారు. ట్రంప్ వ్యాఖ్యల పై స్పందించేందుకు భారత విదేశాంగ శాఖ నిరాకరించింది. భారత్ పై ట్రంప్ సలహాదారు నవారో చేస్తున్న వ్యాఖ్యల్ని ఖండించేందుకు ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో ట్రంప్ వ్యాఖ్యల పై స్పందించేందుకు ఏమీ లేదని విదేశాంగశాఖ తెలిపింది. ఇప్పటికే ట్రంప్-మోదీ మధ్య గతంలో ఉన్న వ్యక్తిగత సంబంధాలు సైతం క్షీణించాయంటూ అమెరికా మాజీ భద్రతా సలహదారు సహా పలువురు వ్యాఖ్యానించారు.

## వినాయకుడి మండపం వద్ద రగడ.. మంత్రి కోమటిరెడ్డి ప్రసంగాన్ని అడ్డుకున్న బీజేపీ.. ఉద్రిక్తత

:నల్గొండలో గణేశ్ నవరాత్రి ఉత్సవాల వేదిక వద్ద తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. నల్గొండ పాతబస్తీలోని ఒకటో నంబర్ వినాయకుడి మండపం వద్ద మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రసంగిస్తుండగా, బీజేపీ నాయకులు, కార్యకర్తలు అడ్డుకున్నారు. పవిత్రమైన పండుగ వేదికపై మంత్రి రాజకీయ ప్రసంగాలు చేయడం ఏమిటని కోమటిరెడ్డిపై బీజేపీ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో కాంగ్రెస్, బీజేపీ శ్రేణుల మధ్య మాటామాటా పెరిగి తీవ్ర వాగ్వాదం, తోపులాట చోటుచేసుకున్నాయి. దీంతో ఆ ప్రాంతంలో ఒక్కసారిగా గందరగోళ వాతావరణం నెలకొంది. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు, ఇరువర్గాలను చెదరగొట్టి పరిస్థితిని అదుపులోకి తెచ్చే ప్రయత్నం చేశారు. ఈ ఘర్షణకు సంబంధించి బీజేపీ నల్గొండ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకుని, స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించేందుకు యత్నించారు. అయితే, తమ నాయకుడి అరెస్టును నిరసిస్తూ బీజేపీ కార్యకర్తలు పోలీసులను అడ్డుకున్నారు. పోలీసుల చర్య ఏకపక్షంగా ఉందని, అధికార పార్టీకి కొమ్ముకాస్తున్నారని వారు తీవ్రస్థాయిలో ఆరోపించారు. అన్యాయంగా అరెస్టులు చేస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. ఈ సందర్భంగా పోలీసులకు, బీజేపీ కార్యకర్తలకు మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. అనంతరం పోలీసులు వారిని అక్కడి నుంచి పంపించివేసి, పరిస్థితిని అదుపులోకి తెచ్చారు.

# నిమర్జనం కెళ్ళి లోకాన్ని వదిలి వెళ్ళిన యువకులు.....

జాగ్రత్తలు పాటించాలని సూచించిన :-సీకే న్యూస్



**పెబ్బేర్ మున్సిపాలిటీ (సి కే న్యూస్)** ఈరోజు ఉదయం సమయం సుమారు 01: 15 గంటల సమయంలో సుచి రెస్టారెంట్ దగ్గర రంగాపురం గ్రామ సమీపంలో హైదరాబాద్ వైపు వెళుతున్న రోడ్డుపై నాచహెల్లి, వనపర్తి మండలం గ్రామానికి చెందిన 12 మంది వ్యక్తులు బీచుపల్లి దగ్గర గణేష్ నిమజ్జనం ముగించుకొని తిరిగి వారి గ్రామానికి ట్రాక్టర్ లో వెళుతుండగా రంగాపురం దాటిన తర్వాత సుచి రెస్టారెంట్ దగ్గర వెనకాల నుండి వస్తున్న ఒక డీసీఎం %ూూా 39 శ% 1678 గల దాని డ్రైవరు అతివేగంగా అజాగ్రత్తగా వచ్చి ముందు వెళ్తున్న ట్రాక్టర్ ను వెనకాల నుంచి ఢీకొట్టడం వల్ల ట్రాక్టర్ ఇంజన్ మీద కూర్చున్నటువంటి 5 మందిలో ఇద్దరు వ్యక్తులు 1) సాయి తండ్రి పేరు శీను వయసు 25 సంవత్సరాలు వృత్తి కూలి పని కులం బోయ నివాసం షర్మిల గ్రామం, రెండవ వ్యక్తి శంకర్డీసీఎం తండ్రి గోవిందు వయసు 28 సంవత్సరాలు పూర్తి కూలి పని నివాసము నాచినెల్లి గ్రామం వనపర్తి మండలం డీసీఎం క్రింద పడి స్పాట్లోనే చనిపోవడం జరిగింది. మరో ఇద్దరు వ్యక్తులు 1) అబ్దుల్లా తండ్రి గోపాలు, %ఘ్రత్రవ% 20 సంవత్సరాలు వృత్తి వ్యవసాయం కులం.బోయా నివాసం నాచహెల్లి గ్రామం మరియు విష్ణు, తండ్రి మల్లేష్, వయసు 24 సంవత్సరాలు, వృత్తి. జెసిబి ఆపరేటర్, నివాసం నాచహెల్లి గ్రామం లకు గాయాలు అయినవి ట్రాలీలో ఉన్నటువంటి మిగతా ఏడుగురు క్షేమంగా బయటపడడం జరిగింది. ప్రస్తుతం డీసీఎం డ్రైవర్ డీసీఎం వదిలి పారిపోయాడు. మృతులను మరియు గాయపడిన వారిని వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది.

# భద్రాచలం పట్టణంలో పాయిజన్ తీసుకొని ప్రేమ జంట ఆత్మహత్య.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్ 05,** భద్రాచలం పట్టణంలోని కరకట్ట (స్మశాన వాటిక) అనుకొని ఉన్న ఒక లాడ్జి లో శుక్రవారం ఉదయం 8.00 గంటల ప్రాంతంలో....

ప్రేమ జంట పాయిజన్ తీసుకొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన పట్టణంలో సంచలనంగా మారింది....

యువకుడు అక్కడికక్కడే మృతి చెందగా... యువతినీ వైద్య నిమిత్తం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించిగా కొద్దిసేపటి క్రితం మృతి చెందినట్లు సమాచారం...

ఘటన స్థలానికి పోలీసులు చేరుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం.....

మృతి చెందిన యువకుడికి ఇదివరకే పెళ్లి కాగా, ముగ్గురు పిల్లలు ఉన్నట్లు సమాచారం .....

మృతిచెందిన యువకుడి (34) స్వస్థలం కుకునూరు మండలం కాగా.....

యువతి (16) స్వస్థలం అశ్వాపురం మండలం అని తెలుస్తుంది.....

పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది......



**సెప్టెంబర్ (05) సి కె న్యూస్ అబ్దుల్లా ఉస్మాన్ నారాయణఖేడ్ జిల్లా సంగారెడ్డి**

జీఎస్టీ పై పన్నును తగ్గించిన తగ్గించడం అభినందనీయమని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు రామకృష్ణ అన్నారు. శుక్రవారం నారాయణఖేడ్లో మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

పేదలకు సంక్షేమ పథకాలు అందరికీ అందించాలనే ఉద్దేశంతో ప్రధాని నరేంద్ర మోడీ పనిచేస్తున్నారని అన్నారు. ప్రపంచ పటంలోనే భారతదేశానికి మంచి మలుపు తీసుకొచ్చిన నాయకుడు ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. అన్ని వర్గాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేలా పనిచేస్తున్నారని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలు వర్షం వ్యక్తం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు

# నియామక ఉత్తర్వుల పంపిణీ కార్యక్రమానికి తరలిన గ్రామ పాలన అధికారులు

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**సెప్టెంబర్ 5 ( సీ కే న్యూస్)** ప్రభుత్వం చేపట్టిన గ్రామ పాలనాధికారులకు నియామక ఉత్తర్వుల పంపిణీ కార్యక్రమానికి గ్రామ పాలన అధికారులు తరలి వెళ్లారని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం నుండి 3 బస్సులను జిల్లా ఆదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, లక్షెట్టిపేట, హాజీపూర్ మండలాల తహసిల్దారులు దిలీప్ కుమార్, శ్రీనివాసరావు దేశ్ పాండే లతో కలిసి జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హైదరాబాద్ లోని హైటెక్ సిటీలో జరగనున్న కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చేతులమీదుగా గ్రామ పాలనా అధికారులకు నియామక ఉత్తర్వులు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామ పాలనాధికారుల పోస్టింగ్ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, నిబంధనలకు లోబడి నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా నుండి 124 మంది గ్రామ పాలనాధికారులు ఉత్తర్వుల పంపిణీ కార్యక్రమానికి హాజరయ్యేందుకు 3 బస్సులను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి బస్సులో ఒక ఉపతహసిల్దార్, ఒక పోలీస్ కానిస్టేబుల్ ఉంటారని, గ్రామ పాలన అధికారులకు భోజన సౌకర్యం కల్పించడం జరుగుతుందని తెలిపారు.




ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మంచిర్యాల జిల్లా పౌరసంబంధాల అధికారిచే జారీ చేయనైనది


# సమస్యలు పరిష్కరించాలని ఎంపీకి వినతి





**సెప్టెంబర్ 5 ( సీ కే న్యూస్)** ఈరోజు జన్నారం మండల్ బిజెపి అధ్యక్షులు శ్రీ మధుసూదన్ రావు మరియు జిల్లా కౌన్సిల్ సభ్యులు కొంతం శంకరయ్య గారి ఆధ్వర్యంలో ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గౌరవనీయులు శ్రీ గోడం నగేష్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి రోటిగూడ గ్రామానికి ఉన్న సమస్య బండోర్రె మీద హై లెవెల్ వంతెన మరియు మహమ్మదాబాద్ నుంచి రోటిగూడ ఊరు చివరి వరకు 4 కిలోమీటర్ల పొడవు బీటీ రోడ్ నిర్మాణం, మరియు లక్ష్మీదేవి టెంపుల్ రోడ్డు, స్కూల్ నుంచి నల్ల పోచమ్మ వరకు, బాదం పెల్లి వద్ద అలుగు ఒర్రె బ్రిడ్జి నిర్మాణం మండల కేంద్రంలో30 పడకల ఆసుపత్రి పొనకల్ పట్టణంలో రోడ్డు వెడల్పు సెంట్రల్ లైటింగ్ సిస్టం ఇరువైపులా డ్రైనేజీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వివిధ గ్రామాలలో బీటీ రోడ్డు నిర్మాణం గురించి ఎంపీ గారితో రోటిగూడ బిజెపి నాయకులు, మేడ నరహరి, సేపూరి గోపాల్, ఉప్పు రాజన్న, నీరటి శ్రీనివాస్, శివనూరి శ్రీనివాస్ గారు మాట్లాడడం జరిగింది. ఎంపీ గారు సానుకూలంగా స్పందించి వీలైనంత తొందర ఈ పని చేపిస్తా అని హామీ ఇవ్వడం జరిగింది,

# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికైన ఉపాధ్యాయిని




**పలమనేరు ,సెప్టెంబర్ 5, సి కే న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం తరపున ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికైన పలమనేరు నివాసి.

చిత్తూరు జిల్లా కేంద్రం, జడ్పీ సమావేశ మందిరంలో, గురుపూజోత్సవ కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి వరలక్ష్మి, చిత్తూరు ఎంఎల్ఏ గురజాల జగన్ మోహన్ నాయుడు, పూతలపట్టు ఏం ఎల్ ఏ మురళీ మోహన్,జెడ్పీ సీఈవో రవికుమార్ నాయుడు,మేయర్ అముద,ఇతర జిల్లా అధికారుల సమక్షంలో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవం కార్యక్రమంలో ఉత్తమ ఉపాధ్యాయురాలిగా(ఆర్.రమ, గణిత ఉపాధ్యాయిని, గంగవరం మండలం)సన్మానం ప్రశంసా పత్రం జ్ఞాపిక అందుకొన్నారు.ఈ సందర్భంగా,

ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత ఆర్. రమ కు ఎం ఈ ఓ లు,సహచర ఉపాధ్యాయులు ప్రత్యేక శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు.

# రిటైర్డ్ టీచర్లకు సన్మానం



**పలమనేరు ,సెప్టెంబర్ 5, సి కె న్యూస్:** ఉపాధ్యాయ దినోత్సవం ను పురస్కరించుకొని, రిటైర్డ్ టీచర్లు సుగుణమ్మ, సుబ్రహ్మణ్యం రెడ్డి గార్లకు ఘనంగా సన్మానం.

స్థానిక టీచర్లుగా ఉన్న సుబ్రమణ్యం రెడ్డి మరియు సుగుణమ్మ హెచ్ఎం గా పలు ప్రభుత్వ హైస్కూల్లో పనిచేశారు.

సుగుణమ్మ, సుబ్రహ్మణ్య రెడ్డి వీరిద్దరి వద్ద చదువుకోని వారు పలమనేర్ పరిధిలో ఉండరంటే అతిశయోక్తి కాదు.

టీచర్స్ డే ను పురస్కరించుకొని, ఈరోజు, నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ క్రైమ్ కంట్రోల్ ఫోర్స్ నేషనల్ సెక్రెటరీ మధుమోహన్రావు రిటైర్డ్ టీచర్లు ఇద్దరిని ఘనంగా సన్మానించారు.

మధు మాట్లాడుతూ....నాకు చదువు చెప్పిన ఇద్దరు గురువులను సన్మానించుకోవడం అదృష్టంగా భావిస్తున్నాను అని తెలియజేశారు.

సుగుణమ్మ, సుబ్రహ్మణ్యం రెడ్డి టీచర్లు మాట్లాడుతూ....ఉపాధ్యాయ దినోత్సవం రోజు మమ్ములను గుర్తుంచుకొని సత్కరించిన మధుమోహన్రావును ఆశీర్వదించి, తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

# సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి వేడుకలు ఘనంగా



**సెప్టెంబర్ 05 (సీ కే న్యూస్) చేగుంట :** చేగుంట మండల కేంద్రంలో మండల వనరుల కేంద్రం వద్ద సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి వేడుకలు, ఎం ఈ ఓ, నీరజ ఆధ్వర్యంలో చిత్రపటానికి పులామాల వేశారు. ఈ సందర్భంగా చేగుంట ఎంఈఓ నీరజ మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని, విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఉన్నప్పుడే ఉపాధ్యాయులకు గుర్తింపు వస్తుందని అన్నారు,మరియు ఉపాధ్యాయుని నుంచి రాష్ట్రపతి స్థాయికి ఎదిగిన సర్వేపల్లి రాధాకృష్ణన్, నేటి విద్యార్థులకు ఉపాధ్యాయులకు ఆదర్శమని అన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల ఉపాధ్యాయ సంఘ నాయకులు చల్లా లక్ష్మణ్,గందే పాండు, మనోహర్ రావు, రావుల వెంకటేష్, నాగరాజు, పెంటా గౌడ్ , కృష్ణమూర్తి, రామకృష్ణ, విజయసేనారెడ్డి, యాదగిరి, సుమతి,మంజులత,దేశపతి కృష్ణమూర్తి, సురేందర్, సిద్ధరాములు,సత్యనారాయణ, రమేస్ , వెంకటేశ్వర్లు, శంకర్, శివప్రసాద్ ,సిఆర్పి రమేష్ తదితరులు పాల్గొన్నారు

# రక్త దానం - ప్రాణ దానంలికార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ జెడ్పిటిసి కోడిత్యాల నరేందర్ గుప్తా






**సి కె న్యూస్ ఆత్మకూర్ యం రిపోర్టర్ షేక్ అజీజ్ :**

ఈరోజు లింగరాజుపల్లి గ్రామంలో హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో" లైఫ్ వాలంటరీ బ్లడ్ సెంటర్" హైదరాబాద్ వారిచే రక్త దాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ జెడ్పిటిసి కొడిత్యాల నరేందర్ గుప్తా మాజీ ఎంపీటీసీ సభ్యులు సోలిపురం మల్లారెడ్డి పాల్గొని రక్త దాన శిబిరం ప్రారంభించారు రక్త దానం చేసిన జర్నలిస్ట్ మేడి స్వామి

# అరూరు గ్రామంలో ఉన్న 8 గణేష్ మండపాల యూత్ సభ్యులకు కలిపి 40000 వేల రూపాయలు విరాళం అందజేత.

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబర్ 5.** డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి విరాళాధాత. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని అరూరు గ్రామ పరిధిలో ఉన్న యూత్ కమిటీలు. ప్రిన్స్ యూత్, ఫ్రెండ్స్ స్టార్ యూత్,టార్గెట్ యూత్, ముత్యాలమ్మ ఉత్సవ కమిటీ,శ్రీకృష్ణ యూత్,మల్లికార్జున యూత్ అసోసియేషన్,జై భీమ్ యూత్,రామకృష్ణారెడ్డి కాలనీ ఉత్సవ కమిటీ,మొత్తం ఎనిమిది గణేష్ మండపాలకు సంబంధించిన యూత్ సభ్యులకు ఒక్కొక్క యూత్ సభ్యులకు ఐదు వేల రూపాయలు చొప్పున 40,000 వేల రూపాయలు గణేష్ మండపాల దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించి డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి సొంత నిధులు విరాళం యూత్ సభ్యులకు అందజేసినారు. గణేష్ ఉత్సవ కమిటీ యూత్ సభ్యులు మీడియా ద్వారా వాకిటి అనంతరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు.

వాకిటి అనంతరెడ్డి మీడియాతో మాట్లాడుతూ గ్రామంలోని గణేష్ నిమజ్జనం సందర్భంగా.

మంచి వాతావరణం లో గణేష్ నిమజ్జనం చేయాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని. యూత్ సభ్యులు సమన్వయం పాటించాలని ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలని యూత్ సభ్యులను కోరినారు. విరాళం అందజేసే కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ మాజీ సర్పంచ్ చెమ్మయ్య సత్తిరెడ్డి రెబస్ నరేష్ లక్ష్మణ్ గౌడ్, బుర్ర శ్రీను బుర్ర శ్రీకర్ బుర్ర మల్లేశం అచ్చయ్య పోలేపాక నరసింహ వేముల ఎట్టయ్య నల్ల సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



# చెన్నకేశవ యూత్ కమిటీ లడ్డూ లాటరీ.

గణేశ్ లడ్డూ కైవసం చేసుకున్న గోవిందరావు.



సి కే న్యూస్ చింతకాని. చింతకాని మండల కేంద్రంలోని శ్రీ చెన్నకేశవ స్వామి టెంపుల్ రోడ్ నందు 4 వ వార్షికోత్సవం సందర్భంగా చెన్నకేశవ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి వినాయకుని విగ్రహం దగ్గర శుక్రవారం నాడు లడ్డు లాటరీ ని ప్రారంభించిన చింతకాని మండల ప్రెస్ క్లబ్ కార్యదర్శి దిశ రిపోర్టర్ వెన్నబోయిన సురేందర్ నది ధాత్రిక పత్రిక రిపోర్టర్ దునుకుల వీరేందర్(%ణయా%) స్వామి వారి లాటరీ లో ప్రథమ,ద్వితీయ,తృతీయ టోకెన్స్ లో మొదటి లాటరీ టోకెన్ లో చింతకాని గ్రామానికి చెందిన ఆముదాల గోవిందరావు కైవసం చేసుకున్నారు.రెండవ లాటరీ టోకెన్ లో చింతకాని గ్రామానికి చెందిన చెరుకుపల్లి అరుణ,మూడవ టోకెన్ ను నరసింహాపురం గ్రామానికి చెందిన ఉప్పెల్లి గోపయ్య లు మహా లడ్డు ప్రసాదం ను సొంతం చేసుకున్నారు కమిటీ సభ్యులు లడ్డు ని ఆముదాల గోవిందరావు కి అందజేశారు.

ఈ కార్యక్రమంలో చెన్నకేశవ యూత్ అధ్యక్షుడు ఉప్పెల్లి నాగార్జున,ఉపాధ్యక్షుడు గంధసిరి రాజేష్,కమిటీ సభ్యులు కౌశిక్,చరణ్,చరణ్ వినయ్, గౌతమ్,రామకృష్ణ,శేఖర్ మరియు భక్తులు కామగాణి బుచ్చయ్య,గంధసిరి శ్రీను,కొంపెల్లి శ్రీను,గడ్డం వెంకటేశ్వర్లు,గంధసిరి వెంకటేశ్వర్లు,కొడవకంటి సైదేశ్వర్రావు,తాళ్లూరి వెంకటేశ్వర్లు, జాజాల రాజు, మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## శ్రీ లింగేశ్వర యూత్ ఆధ్వర్యంలో, గణపతి నిమజ్జనోత్సవం ఘనంగా




సెప్టెంబర్ 05 (సీ కే న్యూస్) చేగుంట : చేగుంట మండల కేంద్రంలోనీ 1వ వార్డ్ లో, శ్రీ లింగేశ్వర యూత్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ విఘ్నేశ్వర వినాయకుడి నిమజ్జనం, ఆట పాటలతో కొలటలతో ఘనంగా మంగళ వాయిద్యాలతో, తుప్పిటి గుల్ల డ్యాన్సులతో ఊరేగింపుగా వెళ్లి నిమజ్జనం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ప్రముఖ సంఘసేవకుడు అయిత పరంజ్యోతి ముఖ్యఅతిథిగా వచ్చి ఆ గణనాధుని దర్శించుకున్నారు, శ్రీ, లింగేశ్వర యూత్, మరియు కాలనీవాసులు పాల్గొన్నారు

## జిల్లా ప్రెస్ క్లబ్ బ్రోచర్ ఆవిష్కరించిన ఆర్ టి ఓ.

33 మంది జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ల జిల్లా ప్రెస్ క్లబ్.




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 05,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రెస్ క్లబ్ వెల్ఫేర్ ట్రస్ట్ అధ్యక్షులు రత్నకుమార్ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటరమణ ని వారి చాంబర్లో జిల్లా ప్రెస్ క్లబ్ స్టాఫ్ రిపోర్టర్ల బృందం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ కు చెందిన 33 మంది జిల్లాస్టాఫ్ రిపోర్టర్ల తో కూడిన బ్రోచర్‌ను ఆర్టీవో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్యగా వారధిగా ఉంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు తెలియజేస్తున్నా 33 మంది మీడియా ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ స్టాప్ రిపోర్టర్లు కత్తి బాలకృష్ణ, జె పల్గుణ, ఎన్. ఎస్డి నూర్ రబ్బాని, తదితరులు పాల్గొన్నారు.

## బొంత ఈదయ్య కుటుంబానికి 5000 రూపాయలు.

ఆర్థిక సహాయం అందజేత.

సి ఎన్, రెడ్డి, సహకారంతో.



సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాల రాజు సెప్టెంబర్ 5. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం జంగారెడ్డి పల్లి గ్రామానికి చెందిన బొంత ఈదయ్య,మరణించడం జరిగింది వారి కుటుంబాన్ని బిజెపి స్టేట్ ఎక్స్క్యూటివ్ మెంబర్ సి,ఎన్, రెడ్డి,పరామర్శించి,5000 రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఆరూరు మాజీ సర్పంచ్ జినుకలదానయ్య , బొలుగుల భాగ్యమ్మ,బొంత భాస్కర్, శివరాత్రి శ్రీను, ఆలకుంట్ల దయాకర్, బొంత నరసింహ, శివరాత్రి నరసింహ తదితరులు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు.

## లంబాడిలపై అసత్య ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, సోయం బాబురావులను ప్రజా బహిష్కరణ చేయాలి

తెలంగాణ ఉద్యమ నాయకుడు, రాష్ట్ర గిరిజన నాయకుడు బాదావత్ లక్ష్మణ్ నాయక్



సి కె న్యూస్ ప్రతినిధి:బంజారా లంబాడిలు సింధు నాగరికత కాలం నుండే ఈ దేశ మూల నివాసులని భారత దేశ స్వాతంత్రానికి ముందే గిరిజనులుగా గుర్తింపు పొందారని తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుడు, రాష్ట్ర గిరిజన నాయకుడు బాదావత్ లక్ష్మణ్ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు, 1871లో బ్రిటిష్ పాలకులు బంజారాలను క్రిమినల్ ట్రైబ్స్ జాబితాలో చేర్చారు, 1931లో నిజాం రాజులు చేపట్టిన కులగణనలో బంజారా లంబాడిలను గిరిజనుల పట్టికలో చూపించారు. 1956లో ఆంధ్రప్రదేశ్ రాష్టం ఏర్పడినప్పుడు ఆంధ్ర ప్రాంతంలోని లంబాడిలు, సుగాలిలను భారత పార్లమెంట్ ఉభయసభల ఆమోదంతో షెడ్యూల్ క్యాస్ట్ మరియు షెడ్యూల్ ట్రైబ్స్ లిస్ట్ ఆర్డర్ - 1956 ప్రకారం గిరిజనులుగా గుర్తింపు పొంది గిరిజన జాబితాలో సీరియల్ నెంబర్ 19గా చేర్చాబడ్డారు.1969 లో కె.చందా అధ్యక్షతన వేసిన జాయింట్ పార్లమెంటరీ కమిటీ రిపోర్ట్ ఆధారంగా అప్పటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ ఉభయసభల ఆమోదంతో షెడ్యూల్ క్యాస్ట్ అండ్ షెడ్యూల్ ట్రైబ్స్ (సవరణ) యాక్ట్ 1976 (యాక్ట్ %అశీ 108 శీట%1976) తేదీ. సెప్టెంబర్ 19, 1976 చట్టం చేసి తెలంగాణ ప్రాంతానికి చెందిన లంబాడిలను గిరిజన జాబితాలో క్రమ సంఖ్య 29లో చేర్చారు. ఇటువంటి భారత చట్ట చరిత్ర కలిగిన లంబాడీలను కాదనుకొని లంబాడీ వ్యతిరేకులైన, లంబాడీలపై పలు హింసాత్మకమైన కారణమైన ఆదిలాబాద్ మాజీ ఎంపీ సోయం బాబురావు, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావులను కాంగ్రెస్ పార్టీలోకి చేర్చుకొని బంజారా గిరిజన జాతిలో విద్వేషం కలిగిస్తున్నారు. లంబాడీలకు వ్యతిరేకంగా వీరిద్దరూ తేదీ 24/07/2025న లంబాడిలను గిరిజన జాబితా నుండి తొలగించాలని రిట్ ఫిటిషన్ దాఖాలు చేశారు. ఇది కాంగ్రెస్ పార్టీ ఆదేశాల ప్రకారమే జరిగిందా..? లంబాడీలకు జరుగుతున్న అన్యాయంపై అధికారపక్ష కాంగ్రెస్ పార్టీతో సహా అన్ని తెలంగాణ ప్రతిపక్ష పార్టీలు లంబాడీలకు సమాధానం చెప్పాలని ఈ సందర్భంగా లక్ష్మణ్ నాయక్ డిమాండ్ చేశారు....

## యాస పద్మా రెడ్డి దంపతులకు సన్మానం

రచ్చ శంకర్ దంపతులకు సన్మానం





సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో...ఉపాధ్యాయ దినోత్సవం
ఆత్మకూరు మండల కేంద్రములో ఉపాద్యాయ దినోత్సవం పురస్కరించుకొని మండలం కేంద్రం లో ఉత్తమ ఉపాధ్యాయులుగా
యాస పద్మారెడ్డి రిటైర్డ్ హెచ్ యం, రచ్చ శంకర్ రిటైర్డ్ హెచ్ యం లను తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ తరపున సన్మానించడం జరిగింది. ఈ సంధర్భంగా అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ప్రతికంఠం పూర్ణచందర్ రాజు మాట్లాడుతూ ఉపాద్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని ఉపాధ్యాయులను అందరు గౌరవించాలని అన్నారు ఈ కార్యక్రమంలో జక్కుల ప్రభాకర్, సుల్తాన్ పురుషోత్తం, పర్కాల నర్సయ్య, శంకరయ్య మాద నర్సయ్య, జన్నాయికోడె రామలింగయ్య, మజ్జిగ నర్సయ్య, పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబర్ 5.వలిగొండ : మండల కేంద్రంలో శుక్రవారం మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు పెరమండ్ల యాదగిరి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భముగా సావిత్రి బాయ్ పూలె చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే భారతీయ సంఘ సంస్కర్త ఉపాధ్యాయిని రచయిత్రి ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన త్యాగ ధనురాలు అని అన్నారు. ఆమె కులమత బేధాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపిణి అని అన్నారు ఈ కార్యక్రమంలో వలిగొండ మండల ప్రధాన కార్యదర్శి కాశ మల్లా శేఖర్ బల్లెపు కృష్ణ స్వామి దాసరి లింగస్వామి రాపోలు పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## నిత్యవసర సరుకుల పై జిఎస్టి తగ్గించిన కేంద్ర ప్రభుత్వం

ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన తల్లాడ మండలం భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు చల్ల నాగులు




తల్లాడ సెప్టెంబర్ 5 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్: కేంద్ర ప్రభుత్వం పేద మధ్యతరగతి ప్రజల అవసరాలను గుర్తించి జిఎస్టిని సవరించింది. సవరించిన జీఎస్టీ 28% పన్నులు 18% శాతానికి, మరియు 18% ఉన్న పన్నులను 5% నకు తగ్గించింది. దేశంలో మధ్యతరగతి ప్రజల అవసరాలను గుర్తించి జిఎస్టిని సవరించిన ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి తల్లాడ మండలం రింగు రోడ్డు సెంటర్లో తల్లాడ మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ జీఎస్టీ సవరణ పేద మధ్యతరగతి ప్రజలకు ఊరట నిచ్చే విధంగా ఉందని ఈ సందర్భంగా వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చల్లా నాగులు, జిల్లా కౌన్సిల్ మెంబర్ గాదే కృష్ణారావు,మండల ప్రధాన కార్యదర్శులు రాయల రమేష్ పెరిక కిరణ్, ఉపాధ్యక్షులు గొల్లమందల నరేష్, వేము రజిత, మండల కార్యదర్శులు తమ్మి శెట్టి కృష్ణ, చల్లా నరేష్.కోశాధికారి యద్దనపూడి శ్రీనివాస్, మాజీ యువ మోర్చా అధ్యక్షులు ఎల్లంకి సుధాకర్, మాజీ కిసాన్ మోర్చా అధ్యక్షులు చౌడ నాగేశ్వరరావు, మరియు సీనియర్ నాయకులు యుద్ధగిరి రామారావు,పులి వెంకటేశ్వర్లు, మర్సకట్ల బాబురావు,వేమారెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తల్లాడ మండల కేంద్రంలో ఘనంగా జరిగిన గణనాధుని ఊరేగింపు ..

**ఆర్యవైశ్య సంఘం,శ్రీనగర్ కాలనీ వాసులు భారీ విగ్రహాలతో ఊరేగింపు..**

**భారీగా తరలిన భక్తజన సందోహం...**

తల్లాడ సెప్టెంబర్ 05,సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :తల్లాడ మండల కేంద్రంలో గురువారం రాత్రి వివిధ సంఘాల గణేష్ ఉత్సవ కమిటీల నేతృత్వంలో జరిగిన వినాయక ఊరేగింపు అంగరంగ వైభవంగా కని విని ఎరగని రీతిలో జరిగింది.
తల్లాడ పట్టణంలో వివిధ ప్రాంతాలలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఆయా కమిటీల నేతృత్వంలో రోజువారి ఆధ్యాత్మిక పూజా కార్యక్రమాలే కాకుండా వివిధ రకాల సాంస్కృతిక తదితర కార్యక్రమాలతో ఉత్సవ కమిటీలు నిర్వహించిన నవరాత్రి ఉత్సవాలు భక్తులలో ఆధ్యాత్మిక చింతన పెంపొందించడమే కాకుండా సాంస్కృతిక తదితర కార్యక్రమాలతో మానసిక ఉల్లాసాన్ని కూడా అందించాయి.ఆఖరి రోజు ప్రధాన ఘట్టమైన గణేష్ నిమజ్జన కార్యక్రమం అశేష భక్తజన సందోహంతో డిజె సాంగ్స్ తో కోలాట నృత్యాలతో జై బోలో గణేష్ మహారాజ్ కు అనే నినాదాలతో పట్టణ పురవీధులు ఆహ్లాదకర వాతావరణంతో ఆ గణనాధుని శోభాయాత్ర ఎంతో వైభవంగా అర్ధరాత్రి వరకు కొనసాగింది.

ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నుండి ఆ సంఘ ప్రముఖులు నంబూరి మోహనరావు,అనుమోలు సర్వేశ్వరరావు,జవ్వాజి నగేష్,కేతేపల్లి భాస్కరరావు,లగడపాటి నెహ్రూ,కాశీ,సంతోష్,
కనకయ్య,బాబు,శంకర్,నాగి,మణికంఠ,రామారావు
తదితరులు పాల్గొన్నారు.
శ్రీనగర్ కాలనీ నుండి పెరికే చిన్నబ్బాయి,కోడూరి రాము,షేక్ బాషా,సుధా నాయుడు,గోవిందరావు, ప్రభాకర్ రావు, నరసింహారావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే



పెబ్బేరు సెప్టెంబర్05 (సి కే న్యూస్) పెబ్బేరు మండలం మాలపల్లి గ్రామానికి చెందిన గొల్ల విష్ణు గత వారం రోజుల క్రితం మృతి చెందారు. ఈ క్రమంలో శుక్రవారం గ్రామానికి వెళ్లిన వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. విష్ణు మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. గత కొన్ని రోజులుగా కాలేయ సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటు మృతి చెందారని కుటుంబ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యం - ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ



సెప్టెంబర్ (05) సి కె న్యూస్ అబ్దుల్లా ఉస్మాన్ నారాయణఖేడ్ జిల్లా సంగారెడ్డి.
ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో నమ్మకం కలిగించేలా చర్యలు
ఆరోగ్య శాఖలో 9 వేల పోస్టుల భర్తీ పూర్తి – మరో 8 వేల పోస్టుల భర్తీకి ప్రణాళిక
ప్రతి జిల్లాలో డే కేర్ క్యాన్సర్ సెంటర్లు, గ్రామాల్లో మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వాహనాలు
హైవేల వెంట ప్రతి 30 కి.మీ.కి ఒక ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు
నారాయణఖేడ్ నియోజకవర్గంలో రూ.12.86 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు
ముఖ్య ప్రాజెక్టులు
జూకల్ చౌరస్తా: రూ.1.15 కోట్లతో కన్వెన్షన్ సెంటర్ విస్తరణ
జూకల్: రూ.3.9 కోట్లతో అర్బన్ ఫారెస్ట్ పార్క్
దవ్వూరు – మనూరు: రూ.6 కోట్లతో ఆర్అండ్‌బి రోడ్డు పునరుద్ధరణ
నారాయణఖేడ్ పట్టణం: సిసి రోడ్ల నిర్మాణం
సిర్గాపూర్: రూ.1.56 కోట్లతో కొత్త ప్రాథమిక ఆరోగ్య కేంద్రం
ప్రజాప్రతినిధుల విజ్ఞప్తులు
ఎమ్మెల్యే సంజీవరెడ్డి: నల్ల వాగు ప్రాజెక్టును టూరిస్ట్ కేంద్రంగా అభివృద్ధి చేయాలి
ఎంపీ సురేష్ షెట్కర్: మారుమూల నారాయణఖేడ్‌లో విద్యా, వైద్య రంగాల్లో ప్రాధాన్యం ఇవ్వాలి
పాల్గొన్నవారు అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, సబ్ కలెక్టర్ ఉమా హారతి, రెవెన్యూ, పంచాయతీ రాజ్, అటవీ శాఖ అధికారులు తదితరులు.

## 10-న ,సంయుక్త కిసాన్ ,మోర్చా, %హా ఖ వీ% ,జిల్లా సదస్సును జయప్రదం చేయండి, ,దొండపాటి




కొణిజర్ల సెప్టెంబర్ 5సి కె న్యూస్ :
కేంద్రంలో బిజెపి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను ప్రతిఘటించేందుకు ఈనెల 10వ తారీకు న ఖమ్మం రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే జిల్లా సంయుక్త మోర్చ %హా ఖ వీ%, జిల్లా సదస్సును పెద్ద ఎత్తున రైతులు ఈ సదస్సులో జయప్రదం చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఎస్కేయం జిల్లా నాయకులు దొండపాటి రమేష్ జిల్లా రైతు సంఘం సహాయ కార్యదర్శి తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు స్థానిక దొండపాటి భవన్లో తండు సోమయ్య అధ్యక్షతన జరిగిన రైతు సంఘం సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు పత్తి దిగుమతులు సుంకం 11% శాతం కొనసాగించాలి జిల్లా ఖరీఫ్ పంటలకు సంపూర్ణంగా యూరియా ను రైతులకు అందించాలి వర్షాలకు దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం ప్రభుత్వం నుంచి తక్షణమే ఇవ్వాలి ప్రభుత్వ మార్కెఫేడ్ ద్వారా వర్షానికి బూజువచ్చిన పెసర ధాన్యాన్ని కొనుగోలు చేయాలి పంటల భీమా పథకం ఏర్పాటు చేసి అమలు చేయాలని ఖమ్మంలో ఈనెల 10వ తేదీ ఉదయం 10 గంటలకు రామ నరసయ్య కేంద్రంలో జరిగే జిల్లా. %హా. ఖ. వీ% సదస్సు లో పాల్గొని పెద్ద ఎత్తున జయప్రదం చేయాలని వారు తెలిపారు ఈ సమావేశంలో రైతు సంఘం మండల అధ్యక్షులు డెరంగుల లక్ష్మయ్య మండల ప్రధాన కార్యదర్శి తండు సోమయ్య తోటపల్లి సీతారాములు కొమ్మినేని వెంకయ్య బండారు వెంకటేశ్వర్లు అడప శంకర్రావు రామారావు వెంకటేశ్వర్లు గుడ్డుగొర్ల ,గిరి హుస్సేన్. తదితరులు పాల్గొన్నారు

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సన్మానం



సి కే న్యూస్ చింతకాని. ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా చింతకాని మండలం నాగులవంచ హై స్కూల్ నందు మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.నేరడ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు రాయల శ్రీనివాసరావు, ప్రైమరీ స్కూలు ఉపాధ్యాయులు కేతేపల్లి లక్ష్మీనరసింహారావు, పందిళ్ళపల్లి హైస్కూల్ ఉపాధ్యాయులు తీర్థాల మహేష్ మరియు నామవరం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు రాయపూడి నాగమణి ,గోవిందపురం ఉపాధ్యాయులు ఇమ్మడిశెట్టి నారాయణరావులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు తేలుకుంట్ల శ్రీనివాసరావు,జిల్లా కౌన్సిల్ మెంబర్స్ ఎనిశెట్టి రాజేశ్వరరావు,వెచ్చా మంగపతి రావు,గౌరవ సలహాదారులు ఎనిశెట్టి వెంకటరాజ కృష్ణారావు, వేములపల్లి సూర్యనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి చల్లా కృష్ణారావు ,కోశాధికారి కొండా దుర్గా శంకర్,మండల సంఘ సభ్యులు మైలవరపు రామలింగేశ్వరరావు, గుర్రం శ్రీనివాసరావు ఆత్మకూరు నాగేశ్వరరావు ,దేవిశెట్టి వినోబా తేలుకుంట్ల శంకర్రావు ,కొత్త మాస్ నరేష్ పల్లపూతు వెంకటేశ్వరరావు,తేలుకుంట్ల జనార్ధన్, మురళి ,మిట్టపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# యువత స్వయం శక్తితో ఎదగాలి





**– వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య**

సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి ( శ్రీనివాస్)సెప్టెంబర్ 5:చౌటుప్పల్ మండలం ధర్మోజి గూడెం గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకులు ఐతరాజు శివ నూతనంగా ఏర్పాటుచేసిన మద్రాస్ తాటి బెల్లం టి షాపు ప్రారంభ కార్యక్రమంలో శుక్రవారం చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉబ్బు వెంకటయ్య మాట్లాడుతూ యువత స్వయం శక్తితో ఎదగాలని , చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్, మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వి నరసింహా గౌడ్, ధర్మోజి గూడెం గ్రామ స్థానిక సంస్థల ఎన్నికల ఇన్చార్జ్ కొయ్యడ సైదులు గౌడ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాచకొండ భార్గవ్, గ్రామ శాఖ అధ్యక్షులు వల్లబోతు నారాయణ ,మాజీ ఎంపిటిసి కాసర్ల శ్రీనివాస్ రెడ్డి,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఊదరి శ్రీనివాస్,మాజీ సర్పంచ్ బద్రి లింగయ్య, మాజీ ఉపసర్పంచ్ కొంతం బుచ్చిరెడ్డి, వీరమల్ల సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండపాల దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహణ.

**జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుకసిర బోయిన లింగయ్య.**

సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబర్ 5. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని ఆరూరు గ్రామంలో ఈరోజు గ్రామ పరిధిలో ఉన్న శ్రీ గణేష్ మండపాల దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించిన మత్స్యగిరి గుట్ట మాజీ ధర్మకర్త,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు,తుమ్మల నరసయ్య సేవా సమితి అధ్యక్షులు,కసిరబోయిన లింగయ్యను గ్రామంలోని గణేష్ మండపల యూత్ సభ్యులు శాలువాతో సన్మానం చేసినారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యూత్ సభ్యులు పాల్గొన్నారు.







## అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం దాత, శకుంతల కృష్ణ గౌడ్




సెప్టెంబర్ 05 (సీ కే న్యూస్) చేగుంట:చేగుంట మండలం పోలంపల్లి గ్రామంలో శుక్రవారం నాడు అంబేద్కర్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి అన్నదానం దాత, ర్యాపాకుల శకుంతల కృష్ణ గౌడ్, వారి కుటుంబం అన్నదానం కార్యక్రమానికి సహకరించారు, వారు ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానం కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ అధ్యక్షులు బాల్ నర్సింలు, ఉపాధ్యక్షులు, మహేష్, బాలకృష్ణ సాయి, ఎం రాజు, రాము, నవీన్, ప్రవీణ్, నరేందర్, వంశీ, రామ్ చరణ్, యశ్వంత్, విజయ్, పాల్గొన్నారు,

## ఘనంగా ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణపతి మహారాజుకు ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమం.




సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబర్ 5. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పులిగిల్ల గ్రామంలో శ్రీ గణేష్ నవరాత్రోత్సవాల సందర్భంగా ఫ్రెండ్స్ యూత్ సమక్షంలో అన్నదాన కార్యక్రమం కళ్లెం నరేష్ ఏర్పాటు చేసినారు.

ముందుగా గణేష్ మహారాజ్ కి ప్రత్యేక పూజలు నిర్వహించి యూత్ సమక్షంలో అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు ఫ్రెండ్స్ యూత్ సభ్యులు పాల్గొన్నారు

## మండల కేంద్రంలో మాటూరు శివ ఆధ్వర్యంలో గణపతి పూజ కుంకుమార్చన.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబరు 5. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం. ఈరోజు శివాజీ యువజన సంఘం మారమ్మ వాడ కాలనీలోని విశ్వ వ్యాప్తి బహుజన ఏక్త మహా సంఘ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు గౌరవనీయులు మాటూరి శివకుమార్ గారు శివాజీ యువజన సంఘం సభ్యులు ఆర్గనైజేషన్ వినాయకుడి దగ్గర మాతృమూర్తుల సోదరీమణుల చేత ఈరోజు శుక్రవారం సందర్భంగా వినాయకుని మండపం గణపతి పూజ . కుంకుమార్చన లలితా సహస్రనామాలతోటి పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో యువజన సంఘం నాయకులు మాటూరి వెంకటేశం గారు. మాటూరి కృష్ణ గారు దాసోజు వెంకన్న విష్ణు . సోకం రవి.యాట మల్లేష్ . మాటూరి సంతోష్. నరేష్. యాట శ్రీకాంత్ . శిష్టి సాయికుమార్ .బుంగమట్ల భిక్షం . కాటపల్లి మనోజ్ .మాటూరి ప్రభాస్. కీర్తి శ్రీకాంత్ . తదితరులు పాల్గొన్నారు

## గణేష్ నిమజ్జన కార్యక్రమానికి సర్వం సిద్ధం

- **జిల్లా నలుమూలల నుంచి భద్రాచలం తరలి రానున్న వేలాది విగ్రహాలు**
- **కొత్తగూడెం సూపర్ బజార్ సెంటర్ లో భారీ స్వాగత వేదిక ఏర్పాటు.**

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 05, గత నెల 27 వ తేదీన ప్రారంభం అయిన వినాయక చవితి ఉత్సవాలు నేడు నిమజ్జన కార్యక్రమంతో ముగియనున్నాయి. జిల్లా నలుమూలల నుంచి మాత్రమే కాకుండా ఖమ్మం, నల్గొండ తదితర జిల్లాల నుంచి కూడా పెద్ద ఎత్తున విగ్రహాలు భద్రాచలం గోదావరి నది తీరానికి తరలి రానున్నాయి. ఇందు కోసం అధికార యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేసింది. భారీ క్రెన్లు, గజ ఈత గాళ్ళను సిద్దంగా ఉంచారు. శనివారం అర్ధరాత్రి వరకు ఈ కార్యక్రమం నిర్విరామంగా కొనసాగనుంది. జిల్లా కలెక్టర్ జీతేష్ పటేల్ నృతృత్వంలో అధికార యంత్రాంగం ఇందుకు సంబందించిన ఏర్పాట్లలో నిమగ్నమైంది. జిల్లా కేంద్రం కొత్తగూడెం పట్టణంలో విశ్వ హిందూ పరిషత్, గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సూపర్ బజార్ సెంటర్ వద్ద భారీ స్వాగత వేదిక ఏర్పాటు చేశారు. గత 40 ఏళ్లుగా ఈ అనవాయితీ కొనసాగుతుంది.



ఈ ఏడాది కూడా ఆ సంప్రదాయం కొనసాగిస్తూ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఉత్సవ కమిటీ అధ్యక్షులు లక్ష్మన్ మీడియకు విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం సాయంత్రం 4.00 గంటలకు ప్రకాశం స్టేడియంలో గణపతికీ ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అక్కడి నుంచి శోభా యాత్రగా బస్ స్టాండ్ నుంచి సూపర్ బజార్ వద్ద ఏర్పాటు చేసిన వేదిక వద్ద స్వాగతం అందుకుని నిమజ్జనం నిమిత్తం భద్రాచలం బయలుదేరుతాడని వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు హాజరు కానున్నారు. పెద్ద సంఖ్యలో హాజరు కావాలని అయన పిలుపునిచ్చారు..

సెప్టెంబర్ (05) సి కె న్యూస్ అబ్దుల్లా ఉస్మాన్ నారాయణఖేడ్ జిల్లా సంగారెడ్డి
ఈనెల 7న నారాయణఖేడ్లోని మా ఫంక్షన్ హాల్ లో జరిగే పిఆర్టియు రాష్ట్ర అధ్యక్షులు గుండు లక్ష్మణ్ పదవి విరమణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎక్కం పాండురంగారెడ్డి అన్నారు. శుక్రవారం మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఖేడ్లోని కల్హేర్ మండలం బీబీపేట మారుమూల ప్రాంతం నుండి రాష్ట్ర అధ్యక్షుడు వరకు ఎదగడం చాలా సంతోషకరమన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయులు భారీ ఎత్తున హాజరై విజయవంతం చేయాలని దేవి సింగ్, శివరాజ్,రాజ్ కుమార్,భీమ్రావు,పేర్కొన్నారు.



## దరిపల్లి అనంత రాములు ఇంజనీరింగ్ కళాశాల లో ఘనంగా గురుపూజోత్సవం



సి కె న్యూస్ ప్రతినిధి:దరిపల్లి అనంత రాములు ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులు గురుపూజోత్సవం దినోత్సవాన్ని విశేష ఉత్సాహంతో, అద్భుతమైన వేడుకలతో నిర్వహించారు. ఈ సందర్భంగా దరిపల్లి విద్యాసంస్థల అధినేత మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ దరిపల్లి కిరణ్ గారిని, వైస్ ప్రిన్సిపాల్ చైతన్య గారిని, అలాగే కళాశాల అభివృద్ధికి తోడ్పడుతున్న విభాగాధిపతులు ఏవో చిరంజీవి, ప్రియాంక, మానస, రాజ్, నవీన్ లను విద్యార్థులు ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా దరిపల్లి విద్యాసంస్థల అధినేత మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ దరిపల్లి కిరణ్ మాట్లాడుతూ "గురువు అనేది విద్యార్థుల జీవితాన్ని మార్చగల శక్తి" అని పేర్కొన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణ గారి ఆలోచనలను స్మరించుకుంటూ, గురువుల యొక్క త్యాగం, కృషి, విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో వారి పాత్ర ఎంత ముఖ్యమో వివరించారు.

అలాగే ఉపాధ్యాయులు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు అందరూ ఒకే వేదికపై కలసి పాల్గొని వేడుకను మరింత గౌరవప్రదంగా మార్చారు. ఉత్సాహభరితమైన వాతావరణంలో గ్రూప్ దినోత్సవం విజయవంతంగా ముగిసింది.

## గంగమ్మ ఓడిలోకి గణపయ్య వెళ్లి మళ్లీ రా

నిమజ్జనంలో పాల్గొన్న సండ్రుగు శ్రీకాంత్



సెప్టెంబర్ 05 (సి కే న్యూస్) చేగుంట

చేగుంట మండల కేంద్రంలోనీ చందాయి పెట్ గ్రామంలో శివాజీ యూత్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ విఘ్నేశ్వర వినాయకుడి నిమజ్జనం కార్యక్రమం లొ పాల్గొన్న చేగుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ, యూవ నాయకులు సండ్రుగు శ్రీకాంత్, ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్బంగా భక్తులు,ఆట పాటలతో, కొలటలతో ఘనంగా మంగళ వాయిద్యాలతో, తుప్పిటి గుల్ల డ్యాన్సులతో ఊరేగింపుగా వెళ్లి నిమజ్జనం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో శివాజీయూత్, సభ్యులు, కాలనీవాసులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు,

## నరేంద్ర మోడీ విదేశీ పత్తి దిగుమతి పై పన్ను ఎత్తివేసి దేశ రైతాంగానికి ఊరి బిగించే చర్యలను మానుకోవాలి-కోలేటి నాగేశ్వరరావు



సి కె న్యూస్ చింతకాని.కేంద్ర ప్రభుత్వం పత్తి దిగుమతి పై ఉన్న 11 శాతం పన్ను రద్దు చేయటానికి వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా జరుగుతున్న ఆందోళనలో భాగంగా ఈరోజు చింతకాని మండలం నాగులవంచ గ్రామంలో ప్రచార ఆందోళన నిర్వహించి వ్యవసాయ అధికారి కి మెమోరాండం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా కోలేటి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆగస్టు 15 స్వతంత్ర దినోత్సవం రోజు రైతాంగ ప్రయోజనాలు కాపాడతానని వాగ్దానం చేసి నా నరేంద్ర మోడీ నాలుగు రోజులకే పత్తి రైతాంగం ప్రయోజనాలను పణంగా పెట్టి విదేశీ పత్తి దిగుమతుపై 11% సుంకానీ టెక్స్టైల్ బిల్లు యజమానుల ప్రయోజనాల కోసం మరియు అమెరికన్ కంపెనీల ప్రయోజనాల కోసం రైతులను బలి పశువులుగా మార్చారు ఈ చర్య వలన టెక్స్టైల్ కంపెనీలు విదేశీపత్తిని దిగుమతి చేసుకొని తమ గోడౌన్ లో నింపుకుంటాయి మన దేశ పత్తి మార్కెట్లోకి వచ్చే టైంకి ఈ విధంగా విదేశీ పత్తిని దిగుమతి చేసుకోవడం వల్ల మన పత్తి ధరలు పడిపోయి రైతాంగం విపరీతంగా నష్టపోతారు పెట్టుబడి దారుల ప్రయోజన కోసం తీసుకున్న ఈ చర్య భారత రైతాంగం ప్రధానంగా పత్తి రైతాంగం దివాలా తీసి ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఏర్పడుతుంది దేశంలో 60 లక్షల పత్తి రైతుల ఉసురు పోసుకునే ఈ చర్యలను జీవోను తక్షణ మే ఉపసంహరించుకోవాలి స్వామినాథన్ సిఫార్సుల ప్రకారం పత్తికి పదివేల రూపాయల మద్దతు ధర ప్రకటించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలి ఆత్మహత్య చేసుకున్న రైతాంగ కుటుంబాలకు 25 లక్షల ఎక్స్గ్రేషియా వారి పిల్లల చదువుకు ఏర్పాటు వారి రుణాలను మాఫీ చేయాలి కాటన్ కార్పొరేషన్ ను పునః నిర్మించి పత్తి శేఖర్ కేంద్రాలను పెంచాలి పత్తి కొన్న ఎనిమిది గంటల్లోపే డబ్బులు చెల్లించాలి వీటితోపాటు ఇప్పటికే చేసుకున్న శిక్ష వాణిజ్య ఒప్పందాలను రద్దు చేసుకోవాలి. రైతాంగ ప్రయోజనాలను కాపాడాలి తదితర డిమాండ్లతో ఈ నెల 10న ఖమ్మంలో సంయుక్త కిసాన్ మోర్చా భాగస్వామ్య రైతు సంఘాలతో రామ నరసయ్య విజ్ఞాన కేంద్రం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యాలయంలో సదస్సును ఏర్పాటు చేస్తున్నాం ఈ సదస్సులో కేంద్ర రాష్ట్ర సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు పాల్గొన్నారు రైతాంగం అధిక సంఖ్యలో పాల్గొనాలి ఈ కార్యక్రమంలో రైతులు తోటకూరి పుల్లారావు అంబటి మల్లికార్జున్ తాత వెంకటి నారపోగు వెంకటేశ్వర్లు వంకాయలపాటి అప్పారావు సుమన్ మహిళా రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మోదీ జీఎస్టీ సంస్కరణలతో సామాన్యుడికి లబ్ధి

**జీఎస్టీ భారాన్ని తగ్గించిన మోదీకి కృతజ్ఞతలు.**

**భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకులు, కర్ణాటక%–%తమిళనాడు రాష్ట్రాల కో ఇంచార్జ్ పొంగులేటి సుధాకర్ రెడ్డి**



సి కె న్యూస్ ప్రతినిధి:భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆర్థిక రంగంలో తీసుకున్న సంస్కరణలతో దేశవ్యాప్తంగా సాధారణ ప్రజానీకానికి లబ్ధి చేకూరిందని భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకులు, కర్ణాటక%–%తమిళనాడు రాష్ట్రాల కో ఇంచార్జ్ పొంగులేటి సుధాకర్ రెడ్డి అన్నారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జీఎస్టీ తగ్గించిన సందర్భంగా పొంగులేటి సుధాకర్ రెడ్డి స్పందిస్తూ ధన్యవాదాలు తెలిపారు. "ప్రధాని మోదీ దూరదృష్టి, ప్రజానుకూల ఆలోచనల వల్లే ఈ రోజు దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు నిజమైన ఊరట లభిస్తోంది. జీఎస్టీ సవరణలు కేవలం పన్ను తగ్గింపుల కింద మాత్రమే కాకుండా, ఆర్థిక స్థిరత్వాన్ని సాధించే దిశగా ఒక చారిత్రక అడుగు," అని ఆయన పేర్కొన్నారు.

ఇప్పటికే అనేక రాష్ట్రాల్లో వ్యాపారులు, చిన్న రీటైల్ దుకాణదారులు, స్వయం ఉపాధి పొందుతున్న వర్గాలు ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాయి. ముఖ్యంగా నిత్యావసరాల సరుకులు, పేద ప్రజల వినియోగానికి సంబంధించిన వస్తువులపై పన్ను తగ్గింపులు జరిగి ఉండటంతో, మార్కెట్ ధరలు మరింత స్థిరంగా మారనున్నాయని అంచనాలు ఉన్నాయి.

ఆర్థిక నిపుణులు కూడా మోదీ తీసుకున్న ఈ సంస్కరణలు సరఫరా శృంఖలపై సానుకూల ప్రభావం చూపుతాయని చెబుతున్నారు. ఒక వైపు వినియోగదారుడి పై పడే భారం తగ్గుతుండగా, మరోవైపు వ్యాపార వర్గాలకు సులభమైన పన్ను విధానం అందుబాటులోకి రావడం వల్ల దీర్ఘకాలంలో ఆర్థిక వృద్ధి దిశగా దేశం ముందుకు సాగుతుందని భావిస్తున్నారన్నారు. దేశవ్యాప్తంగా జీఎస్టీ సంస్కరణల ప్రభావం మరింత స్పష్టంగా రాబోయే నెలల్లో బయటపడనుంది. ముఖ్యంగా ద్రవ్యోల్బణం నియంత్రణలోకి రావడం, వినియోగం పెరగడం, మార్కెట్ స్థిరీకరణ దిశగా కదలడం ఈ నిర్ణయానికి ప్రత్యక్ష ఫలితాలుగా నిలుస్తాయని పరిశీలకులు అభిప్రాయపడ్డారు.

# తెలంగాణ క్రీడాభివృద్ధికి సహకరించండి



**ఖేలో ఇండియా ప్రతిపాదనలకు ఆమోదం తెలపండి**

**జాతీయ అంతర్జాతీయ పోటీలకు సహకారం అందజేయండి**

**కేంద్ర క్రీడా శాఖ మంత్రి మన్ సుఖ్ మాండ్వియా ను కోరిన తెలంగాణ క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి**

సి కె న్యూస్ ప్రతినిధి:ఖేలో ఇండియా 2026 గేమ్స్ తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించాలని ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి గారు ఇచ్చిన ఖేలో ఇండియా పథకం కింద తెలంగాణలో చేపట్టాల్సిన వివిధ ప్రతిపాదనలను వెంటనే ఆమోదం తెలపాలని కేంద్ర క్రీడా శాఖ మంత్రి మన్ సుఖ్ మాండ్వియా ను తెలంగాణ రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి విజ్ఞప్తి చేశారు.

న్యూఢిల్లీలోని ఆయన కార్యాలయంలో స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి క్రీడల శాఖ సలహాదారులు ఏపీ జితేందర్ రెడ్డి కేంద్ర మాజీ మంత్రివర్యులుడాక్టర్ ఎస్ వేణుగోపాల చారి,తెలంగాణ ఒలంపిక్ అసోసియేషన్ కార్యదర్శి మల్లారెడ్డి ల తో మరియు వివిధ అధికారుల బృందంతో కలిసి కేంద్ర క్రీడా శాఖ మంత్రిని కలిశారు.

ఈ సందర్భంగా ఖేలో ఇండియా 20 26 క్రీడలను హైదరాబాదులో నిర్వహించాలని అదేవిధంగా ఖేలో ఇండియా పథకం తెలంగాణ

యాదాద్రి భువనగిరి జిల్లాలో 8 లైన్లతో కూడిన 400 మీటర్ల అథ్లెటిక్స్ సింథటిక్ ట్రాక్ , భువనగిరిలో మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియం రాయగిరి వద్ద స్విమ్మింగ్ పూల్ నిర్మాణం

మహబూబ్నగర్ జిల్లా పాలమూరు యూనివర్సిటీలో సింథటిక్ ట్రాక్ నిర్మాణం

కరీంనగర్ జిల్లా శాతవాహన యూనివర్సిటీలో మల్టీపర్పస్ హాల్, హాకింపేట స్పోర్ట్స్ స్కూల్ లోని కే లో ఇండియా స్టేట్ సెంట్రల్ ఆఫ్ ఎక్సెలెన్సీ సెంటర్ లో ఆర్చరీ రేంజ్ సింథటిక్ ట్రాక్ హాకీ ఫీల్డ్ అభివృద్ధి, హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో స్క్వాష్ కోర్ట్ ల నిర్మాణము, ఎల్బీ స్టేడియంలో నాలుగు లైన్ల సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్,నాచురల్ ఫుట్ బాల్ ఫీల్డ్

గచ్చిబౌలిలో హాకీ గ్రౌండ్ అభివృద్ధి

నల్గొండ జిల్లా మహాత్మా గాంధీ యూనివర్సిటీ లో సింథటిక్ ట్రాక్

నిర్మాణాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత నెలలో ప్రతిపాదనలు ఇచ్చారని వాటిని కి వెంటనే ఆమోదం తెలపాలని వారు విజ్ఞప్తి చేశారు తెలంగాణ ప్రభుత్వ ఆమోదించిన నూతన క్రీడా విధానానికి వివిధ వర్గాల నుండి మంచి స్పందన లభిస్తోందని కేంద్ర మంత్రికి రాష్ట్ర అధికార ప్రతినిధి బృందం వివరించింది.

తొమ్మిది రోజులపాటు నిర్వహించిన జాతీయ క్రీడా దినోత్సవం వేడుకల్లో వివిధ వర్గాలు ఉత్సాహంగా పాల్గొన్నాయని, కేంద్ర ప్రభుత్వ క్రీడా శాఖ ఉద్యమంలా చేపట్టిన సండేస్ ఆన్ సైకిల్ కార్యక్రమాన్ని తెలంగాణలో కూడా పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నామని క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి కేంద్రమంత్రికి వివరించారు. ఆగస్టు 31వ తేదీన చేపట్టిన కార్యక్రమంలో గవర్నర్ పాల్గొన్న విషయాన్ని కేంద్రమంత్రికి వివరించారు. గత ఏడాదిన్నర కాలం నుంచి తెలంగాణ క్రీడా శాఖ నిర్వహించిన వివిధ కార్యక్రమాలను నీకు ఎట్లా ఉండాలి క్లుప్తంగా కేంద్ర క్రీడా శాఖ మంత్రి కి వివరించారు.

వివిధ క్రీడా కార్యక్రమాలకు ఎంతో అనువైన ప్రదేశం హైదరాబాద్ అని, అన్ని రకాల సౌకర్యాలు వసతులు కలిగిన హైదరాబాద్ తో పాటు తెలంగాణ రాష్ట్రంలో వివిధ జాతి అంతర్జాతీయ క్రీడలకు అవకాశం కల్పించాలని వారు కేంద్రమంత్రికి విజ్ఞప్తి చేశారు.

కామన్వెల్త్ ఒలంపిక్స్ క్రీడలు మన దేశంలో నిర్వహిస్తే కొన్ని క్రీడాంశాలు హైదరాబాదులో నిర్వహించడానికి తాము సంసిద్ధంగా ఉన్నామని వారు వివరించారు.

క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్న తెలంగాణలో క్రీడల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు

## ఈనాడు విలేకర్ పలుసం మైసయ్య ను పరామర్శించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.



వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబర్ 5.

వలిగొండ : మండలకేంద్రానికి చెందిన ఈనాడుపత్రిక విలేకరి పలుసం మైసయ్య ఇటీవల గుండెపోటుతో శస్త్ర శికిత్స అయి అనారోగ్యానికి గురి కావడంతో శుక్రవారం స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి బాధితుని ఇంటికీ వెళ్లి పరామర్శించారు. ఆయనతో పాటు వాకిటి అనంతరెడ్డి, పాశం సత్తిరెడ్డి, బడుగు సత్యనారాయణ, నూతి రమేష్, తుమ్మల యూగందర్ రెడ్డి, పబ్బు ఉపేందర్ బోస్, బాతరాజు బాల్ నర్సింహా, సామ రాం రెడ్డి, గుండు దానయ్య, కంకల కిష్టయ్య, కొండూరు బాల్ రాజు, అయిటిపాముల రవి తదితరులు పాల్గొన్నారు.

## అర్బన్ ఫారెస్ట్ పార్కులో అభివృద్ధి పనుల శంకుస్థాపన



సెప్టెంబర్ (05) సి కె న్యూస్ అబ్దుల్లా ఉస్మాన్ నారాయణఖేడ్ జిల్లా సంగారెడ్డి

నారాయణఖేడ్ మండలం జూకల్ శివారులో పలు అభివృద్ధి పనులను శంకుస్థాపన చేసిన తెలంగాణ రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శెట్కర్, నారాయణఖేడ్ శాసనసభ్యులు సంజీవరెడ్డి, నారాయణఖేడ్ మండల ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నరు.నారాయణఖేడ్.నియోజకవర్గంనారాయణఖేడ్ మండల పరిధిలోని జుక్కల్ శివారులోని అర్బన్ ఫారెస్ట్ పార్కులో అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న, తెలంగాణ రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శెట్కర్ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అడిషనల్ కలెక్టర్ చంద్రశేకర్ సబ్ కలెక్టర్ ఉమ హారతి అనంతరం మంత్రి గారు మాట్లాడుతూ అర్బన్ ఫారెస్ట్ డెవలప్మెంట్ పార్కు ఏర్పాటు చేయాలని ఇంత మంచి ఆలోచన చేసిన మీ ఎమ్మెల్యే సంజీవరెడ్డి అని మంత్రి ఎమ్మెల్యే నీ అభినందించారు . మా ఆంధోల్ నియోజకవర్గం పుల్కల్ మండలం లో కూడా అటవీ శాఖ కు 3000 ఎకరాల భూమి ఉంది దానిని కూడా అర్బన్ ఫారెస్ట్ డెవలప్మెంట్ గా అభివృద్ధి చేస్తాం ఈ ఆలోచన రావడానికి కారణం మీ ఎమ్మెల్యే సంజీవ రెడ్డి గారే అని మంత్రి అన్నారు. ఐఈ పార్కు వలన ప్రజలు వృద్ధులు వారి కుటుంబలతో కలిసి కొద్ది సేపు పార్కు లో గడిపి వెళ్తారు. ఈ పార్కుకు క్లాక్ టవర్,మినీ వాటర్ ఫాల్స్ వంటి ఏర్పాటు చేస్తున్నందుకు ఫారెస్ట్ అధికారులను మంత్రి అభినందించారు ఈ కార్యక్రమంలో వారితోపాటు ఫారెస్ట్ అధికారులు,జిల్లా ఉన్నతాధికారులు,ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**కరస్ గుత్తి పిడబ్ల్యుడి రోడ్డు నుండి ఎన్జీ హుక్రన వయా ఎల్గోయి అతిమ్యాల్ రోడ్డు మరియు బాణపూర్ నుండి జి హుక్రన కలిపే లింకు రోడ్డులను కలిపే రింగు రోడ్డు ఫార్మేషన్ గ్రావెల్డింగ్ తో నిర్మించిన రోడ్డు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శేట్కర్ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి**



సెప్టెంబర్ 5 సి కె న్యూస్ అబ్దుల్లా ఉస్మాన్ నారాయణఖేడ్ జిల్లా సంగారెడ్డి

మండల పరిధిలోని డోవుర్ క్రాస్ రోడ్డు వద్ద కరస్ గుత్తి %ూౡెణ% రోడ్డు నుండి %చీ+% హుక్రన వరకు వయ ఎల్గోయి అతిమ్యాల్ రోడ్డు 5 కోట్ల రూపాయలతో మంజూరైన సందర్భంగా శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొని అనంతరం నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణ పరిధిలోని బాణపూర్ రోడ్డు నుండి జి హుక్రన వరకు లింకు రోడ్డులను కలిపే రింగ్ రోడ్డు నిర్మాణపాలనకు శంకుస్థాపన చేసిన తెలంగాణ రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ,జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శేట్కర్, నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అడిషనల్ కలెక్టర్ చంద్రశేకర్ సబ్ కలెక్టర్ ఉమ హారతి,ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వారితోపాటు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు,పట్లోళ్ల సుధాకర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు,లి మున్సిపల్ ఉన్నతాధికారులు, మండల ఉన్నతాధికారులు, మున్సిపల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



సెప్టెంబర్ 5 సి కె న్యూస్ అబ్దుల్లా ఉస్మాన్ నారాయణఖేడ్ జిల్లా సంగారెడ్డి:ఇద్దరు పిల్లలను చంపేసి ఆత్మహత్య చేసుకున్న సంఘటన శుక్రవారం సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం నిజాంపేటలో చోటుచేసుకుంది. కుటుంబ తగాదాల వల్లే పిల్లలను చంపేసి తను ఆత్మహత్య చేసుకుందని ఇరువురు చెబుతున్నారు. ధనుష్ మూడు సంవత్సరాలు, సూర్యవంశీ నెలనరా. సాయంత్రం 6 గంటల సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది.

# ఘనంగా మిలాద్ ఉన్ నబి మహా ప్రవక్త జననం వేడుకలు.



**దేవనకొండ సెప్టెంబర్ 5 సీ కే న్యూస్ :**మహ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా మిలద్ ఉన్ నబి పండుగను పురస్కరించుకుని పట్టణంలో ముస్లింలు శుక్రవారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. పెద్ద మసీద్ నుంచి బస్టాండ్ వరకు భారీ ర్యాలీ చేపట్టారు. అనంతరం మత పెద్దలు మాట్లాడుతూ చెడుని విడనాడి మనిషి సన్మార్గంలో నడిపించిన మహమ్మద్ ప్రవక్త బోధనలు ఆచరణ యోగ్యమన్నారు. ప్రపంచంలో శాంతి పూర్వక మానవ సమాజాన్ని నెలకొల్పేందుకు తన జీవితాన్ని అంకితం చేసిన కారణజన్ముడు మహమ్మద్ ప్రవక్త అన్నారు. అలాగే సర్వ మానవ ప్రపంచ శాంతి కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం భక్తాదులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు.

# ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న డాక్టర్ వి గోపీనాథ్



**గూడూరు సీ కే న్యూస్ ::**గూడూరు మండలం పాటి మీదిగూడెంలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నటువంటి డాక్టర్ వాంకుడోత్ గోపీనాథ్ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ న్ జన్మదిన సందర్భంగా జరుపుకునేటువంటి ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డును ఇతను బోధిస్తున్నటువంటి తీరును సమాజసేవకు గాను మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ జిల్లా విద్యాశాఖ అధికారి దక్షిణామూర్తి ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్రావుల చేతుల మీదుగా శుక్రవారం రోజున జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డును అందుకున్నారు ఈ సందర్భంగా డాక్టర్ గోపీనాథ్ మాట్లాడుతూ గూడూరు మండల అధికారి రవికుమార్ హెడ్మాస్టర్ సుమలతకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలుపుతూ మనం కష్టాన్ని నమ్ముకుని మనం అనుకున్నా లక్ష్యం వైపు అడుగులు వేస్తూ ఉంటే ఫలితమనేది దాని అంతట అదే వస్తుందని నాలుగు గోడల మధ్యలో పాటలు బోధించడమే కాకుండా విలువలతో కూడిన విద్యను అందించాలని ముఖ్యంగా సమాజంలో వారికి అవగాహన కల్పించాలని విద్యార్థులను అన్ని రంగాల్లో రాణించే విధంగా చిన్నప్పటినుండి వారికి ఉత్తేజపరుస్తూ వినూత్నమైన రీతులలో పాఠాలు బోధిస్తే పిల్లలు ఆసక్తికరంగా వింటారని దానిని ఆచరణలో పెడతారని దానివల్ల సత్ఫలితాలు వస్తాయని తెలుపుతూ భవిష్యత్తులో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకోవాలని అదే లక్ష్యంగా పెట్టుకున్నానని తెలిపారు

# దేవనకొండ లో ఘనంగా గురుపూజోత్సవం .



**దేవనకొండ సీ కే న్యూస్ ::**మండల పరిధిలోని స్థానిక పంచాయతీ ఆవరణంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ 137వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కూటమి నాయకులు ఉచ్చీరప్ప,వీరేష్ ,మాలిక్ బాష, బాష,కృష,రామాంజినేయులు ,నాగరాజు, రవీంద్రారెడ్డి, రంగన్న, వీరయ్య హాజరై వారు మాట్లాడుతూ రాధాకృష్ణన్ గొప్ప తాత్విక వేత్త, విద్యావేత్త, రాజకీయావేత్త. ఉపాధ్యాయుడుగా, అధ్యాపకుడిగా, వైస్ ఛాన్సలర్ గా, రాయబారిగా, ఉప రాష్ట్రపతి గా రాష్ట్రపతిగా వివిధ హోదాలు పొంది దేశసేవ చేసిన మహోన్నతుడు అని 1954 లో భారత రత్న తో గౌరవించబడ్డాడు.అని పేర్కొన్నారు.చీకటి అనే అజ్ఞానమును పార దోలి జ్ఞానజ్యోతిని వెలిగించేవారే గురువని, గురు స్థానం మహోన్నతమైనదని లోకానికి చాటిచెప్పిన మహోన్నతుడు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈశ్వర్, హరి, షబ్బీర్,చాంద్ బాష ,గోవింద్ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# గురవయ్య కి అన్ని విధాలుగా అండగానిలుసాంలి

**కాంగ్రెస్ పార్టీ నాయకులు మరిదు రామక్రిష్ణ**

**సి కె న్యూస్ చింతకాని..**



చింతకాని మండలం చిన్నమండవ గ్రామ నివాసి కాశీమాల గురవయ్య, వయసు 65సం: కులం మాల, రాత్రి సుమారు 11గంటల సమయంలో ప్రమాదంవశతు అనగా దోమలనుండి రక్షణ కొరకు దోమల బిళ్ళను వెలిగించుకొని పడుకున్నాడు ,అది కాస్త పక్క బట్టలకు తగిలి పూర్తిగా ఇల్లు మొత్తం కాలిపోతుండగా పక్క ఇండ్ల వారు దోకుపర్తి చిన్ననాగభూసి, గార జయరాజు లు వచ్చి అతన్ని బయటకు లాగారు, లేకపోతే అతనుకూడా అ మంటల్లో కాలేవాడు అని చెపుతున్నారు,,,, ఈ సమాచారం తెలుసుకున్న గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరీదు రామకృష్ణ గౌడ్ వెంటనే అక్కడికి చేరుకొని అతనికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటది అని చెప్పిన్నారు..ప్రమాదం జరిగిన విషయాన్ని, తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్ కి, మండల అధికారులకి తెలియచేసి జరిగిన నష్టాన్ని ఏర్పాటు చేస్తామనిచెప్పారు..

ఈ కార్యక్రమం లో దోకుపర్తి చిన్ననాగభూసి, దోకుపర్తి వెంకటేష్, దోకుపర్తి అంజయ్య, పట్టా బుజ్జిబాబు, పట్టా వెంకటేశ్వర్లు, జయరాజు తదితరులు పాల్గొన్నారు...

# గంగమ్మ ఒడికి గణనాథుడు.



**సి కె న్యూస్, తిరుమలాయపాలెం.**తిరుమలయపాలెం మండలంలోని కాకరవాయి గ్రామంలో గణపతి దేవుడి నిమజ్జనం శుక్రవారం వైభవంగా నిర్వ హించారు. 9 రోజులపాటు పూజలందుకున్న విగ్రహాలను నిమజ్జ నానికి తరలించారు. ముందుగా గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అనంతరం పలుచోట్ల లడ్డు వేలంపాట నిర్వహించారు.. మొదటగా శివ గణేష్ యూత్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో నిర్వహించిన లడ్డు వేలం పాటలో వేద పండితులు నవిలే సురేష్ శర్మ ఆధ్వర్యంలో పలువురు లడ్డు వేలంపాటకై పోటీ పడగా గూడూరు హరీష్ 20,116 రూపాయలకు, అనంతరం కుమ్మరి బజార్లో నిర్వహించిన గణపతి దేవుడు వద్ద గంటల మధుసూదన్ రెడ్డి రు.18016 లకు లడ్డును తగ్గించుకున్నారు..ముఖ్యంగా బాలలు చేసినటువంటి గణపతి దేవుడి దగ్గర ఉన్నటువంటి లడ్డు శేఖర్ 2016లకు దక్కించుకొనడంతో భక్తులు ఆనందం వ్యక్తం చేశారు..ఇదేగ్రామంలో ప్రైమరి స్కూల్ దగ్గర లింగాల బబ్బి రు 12,000, మజీద్ కాలనిలో గుండెబోయిన గణేష్ 3116 దకించుకున్నారు.అనంతరం వీధుల్లో మేళ తాళాలు, డప్పుశబ్దాల మధ్య వినాయ కుడిని ఊరేగించారు. విగ్రహాల ముందు చిన్నపిల్లలు, యువ కులు సంతోషాలతో డ్యాన్స చేశారు.

# సిఐటియు నందవరం మండల అధ్యక్షులుగా ఏకగ్రీవంగా సీనియర్ విలేకరి ఉరుకుందు ఎన్నిక.



**ఎమ్మిగనూరు, సీ కే న్యూస్ :సెప్టెంబర్ 05,**సిఐటియు నందవరం మండల అధ్యక్షులుగా సీనియర్ పాత్రికేయులు ఎన్. ఉరుకుందు శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్బంగా పలువురు మీడియా మిత్రులు,సిఐటియు కార్యవర్గ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్బంగా సిఐటియు నందవరం మండల అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన సీనియర్ పాత్రికేయులు ఎన్. ఉరుకుందు మాట్లాడుతూ నా సేవలను గుర్తించి, నన్ను నమ్మి నాపై ఉంచిన బాధ్యతతో సిఐటియు సంఘాన్ని అందరి సహకారం తో మరింత బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తానని తెలిపారు.

# లక్కీ డ్రా లడ్డును కైవసం చేసుకున్న పస్తం అనిల్



**హనుమకొండ జిల్లా సీ కే న్యూస్ :**హనుమకొండలోని నయీమ్ నగర్ సాగర కాలనీ పోచమ్మ కుంట లో గణపతి నవరాత్రుల సందర్భంగా ఈరోజు నిమర్జనం లో లడ్డు లక్కీ డ్రా లో 200 చీటీలకు లక్కీ డ్రాలో వేయగా అందులో దేవుని అనుగ్రహము కలిగి ఉన్నవారికి దేవుడి యొక్క లడ్డు వెలుతున నమ్మకంతో భక్తులందరూ వారి యొక్క నామకరణంతో చిట్టిలు రాసి ఆ యొక్క లక్కీ డ్రాలో పాల్గొనడం జరిగింది ఈ లక్కీ డ్రాలో చిన్నపిల్లలతో లక్కీ డ్రాలో ఉన్న ఒక్క చిట్టిని తీయడంతో ఆ చిట్టి విప్పి చూస్తే పస్తం ప్రణీత పేరు రావడంతో అక్కడున్న గణనాథ భక్తులందరూ చప్పట్లతో కృతజ్ఞతలు తెలియజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో మహిళా నాయకులు ఉమా పుష్ప లక్ష్మి మౌనిక రామ ఉష శేఖరయ్య చారి సార్ సందీప్ రాజు పస్తం అనిల్ శ్రీనివాస్ కిరణ్ సంపత్ కాలనీవాసులు గణపతి నిమర్జనం ఉత్సవాల్లో భారీ ఎత్తున డాంతులతో నొక్కాలతో డప్పుమోతులతో గణపతి నిమర్జనం చేయడానికి కాళీ మొత్తం గణపతి నిమర్జనం చేయడం జరిగింది

# లిటిల్ డైమండ్ యూత్ శ్రీ శివ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో



**ఖమ్మం సీ కే న్యూస్ :**ఖమ్మం ప్రకాష్ నగర్ లిటిల్ డైమండ్ యూత్ శ్రీ శివ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రుల సందర్భంగా చిన్నారులకు సరస్వతి పూజ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఖమ్మం నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు పాల్గొన్నారు. పగడాల నాగరాజు గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన సరస్వతి పూజలో పాల్గొన్న చిన్నారులకు బహుమతులు ప్రధాన చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోడి లింగయ్య,గడాల రఘు,పత్తికొండ శ్రీనివాసులు,కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన 9వ రోజు వినాయక నిమర్జనం..

● ఏర్పాట్లను ప్రత్యేకంగా పరిశీలించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్



**సంగారెడ్డి జిల్లా, బ్యూరో చీఫ్, సీ కే న్యూస్ ::** 9వ రోజు వినాయక నిమార్జనాలలో భాగంగా జిల్లా వ్యాప్తంగా వినాయకులు నిమర్జన ప్రక్రియ ప్రశాంతంగా ముగిసిందని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలియజేశారు. ఈ సందర్భంగా సంగారెడ్డి మహబూబ్ సాగర్ చెరవు వద్ద ఏర్పాట్లను ఎస్పీ ప్రత్యేకంగా పరిశీలించారు. సబ్-డివిజన్ల వారీగా డిఎస్పీ ల పర్యావేక్షణలో నిమర్జన ప్రక్రియ ప్రశాంతంగా ముగిసిందని , అందుకు సహకరించిన గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు, జిల్లా ప్రజలకు అభినందనలు తెలియజేశారు.

## దండాలు దండాలు లంబోదర....మా విఘ్నాలు బాపవయ్య లంబోదర...

● అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్న వంగేటి శ్రీలక్ష్మి లక్ష్మ రెడ్డి..



**రంగారెడ్డి జిల్లా, సెప్టెంబర్ 05 సీ కే న్యూస్ :**పల్లెచెల్క తండా గణపతి మండపం వద్ద గణపతి నవరాత్రి ఉత్సవాలు కమిటీ నిర్వాహకుల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. గురువారం గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని వంగేటి శ్రీలక్ష్మి లక్ష్మ రెడ్డి గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కమిటీ సభ్యులు, వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు వారిని సాదరంగా ఆహ్వానించి శాలువాతో సన్మానించారు. తదనంతరం గణపతి మండపం వద్ద నిర్వహించిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్న వంగేటి శ్రీలక్ష్మి దంపతులు అక్కడికి విచ్చేసిన గణపతి భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని గావించారు. అనంతరం వంగేటి శ్రీ లక్ష్మి లక్ష్మ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలందరిపై తొలి పూజల గణనాథుని ఆశీస్సులు అనుగ్రహం ఉండాలని, ఆయన అనుగ్రహంతో నియోజకవర్గ మొత్తం ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వి. మల్లేష్ నాయక్, తండా వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్లాపులతో కొట్టుమిట్టాడుతున్న మృణాల్.. బుట్ట సర్దాల్సిందేనా?



హిందీ టీవీ సీరియల్ నటిగా కెరియర్ ఆరంభించి, ఆ తర్వాత నటిగా గుర్తింపు సొంతం చేసుకుంది మృణాల్ ఠాకూర్. తెలుగులో హను రాఘవపూడి దర్శకత్వంలో.. మలయాళ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ ప్రధాన పాత్రలో నేరుగా తెలుగులో నటించిన తొలి చిత్రం సీతారామం. ఈ సినిమాలో సీత పాత్రలో చాలా అద్భుతంగా ఒదిగిపోయి నటించింది మృణాల్ ఠాకూర్. తెలుగులో మొదటి సినిమానే అయినా.. ఆ సినిమాలోని పాత్రతో తెలుగువారి హృదయాలను దోచుకుంది. పైగా తెలుగు ఆడియన్స్ ఈమెను ఓన్ చేసుకున్నారు. తర్వాత నాచురల్ స్టార్ నాని హీరోగా నటించిన హాయ్ నాన్న సినిమాలో కూడా నటించి మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. ఆ తర్వాత విజయ్ దేవరకొండ హీరోగా వచ్చిన ది ఫ్యామిలీ స్టార్ సినిమాలో కూడా కథానాయికగా నటించింది కానీ ఈ సినిమా పెద్దగా వర్కౌట్ కాలేదు. ఇక ఈ సినిమా తర్వాత ఈమెకు తెలుగులో అవకాశాలు రాలేదు. పైగా దాదాపు ఐదు సంవత్సరాల సినీ కెరియర్లో రెండు చిత్రాలు తప్ప మరో సినిమా ఈమెకు విజయాన్ని అందించలేదు. అటు కథానాయికగా ఎదిగిన బాలీవుడ్ లో కూడా వరుసగా ఎదురు దెబ్బలు తగులుతూనే వచ్చాయి. 2019లో హృతిక్ రోషన్ హీరోగా నటించిన సూపర్ 30 సినిమాతో మంచి బ్రేక్ అందుకున్న ఈమె.. ఆ తర్వాత ఒక్క సినిమాతో కూడా సక్సెస్ అందుకోలేకపోయింది. సూపర్ 30 తరువాత బాలీవుడ్ లో తూఫాన్, బాట్లా హౌస్, జెర్సీ, సెల్ఫీ, గుమ్రా, ఆంఖ్ మిచోలి, పిప్పా ఇలా పలు చిత్రాలు చేసింది. కానీ వరుస పరాజయాలే పలకరించాయి. ఇక ఇప్పుడు సన్నాఫ్ సర్దార్ 2లో కూడా నటించింది. అజయ్ దేవగన్ హీరోగా నటించిన ఈ సినిమా కూడా గత శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సినిమాకు ప్రీ రిలీజ్ బస్ పెద్దగా లేకపోవడం వల్ల ఓపెనింగ్స్ రాలేదు. టికెట్ పై 50% ఆఫర్ పెట్టినా కూడా తొలిరోజు థియేటర్లలో జనం కనిపించకపోవడం, పైగా డివైడ్ టాక్ రావడంతో కలెక్షన్లు కూడా సాధించలేకపోయింది. దాంతో వారంలోపే డిజాస్టర్ మూవీగా తేలిపోయింది ఈ సినిమా. ప్రస్తుతం ఈమె ఆశలన్నీ అడివి శేష్ హీరోగా నటిస్తున్న డెకాయిట్ సినిమాపైనే ఉన్నాయి. సాధారణంగా అడివి శేష్ సినిమాలు అంటే మంచి కంటెంట్ తో వస్తాయని అందరికీ తెలిసిందే. ఇప్పటికే ఆయన నుంచి వచ్చిన గూఢచారి , హిట్ 2 వంటి చిత్రాలు భారీ విజయాన్ని సొంతం చేసుకున్నాయి. ఇప్పుడు డెకాయిట్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. మొదట ఈ సినిమాలో శృతిహాసన్ కథానాయికగా ఎంపిక అయ్యి.. కొంత భాగం షూటింగ్ కూడా పూర్తి చేశారు. కాకపోతే శృతిహాసన్ వరుస సినిమాల బిజీ షెడ్యూల్స్ కారణంగా ఈ సినిమాకి డేట్ కేటాయించలేకపోయింది. ఫలితంగా సినిమా నుండీ తప్పుకుందని అడివి శేషు ఒక ఇంటర్వ్యూలో తెలియజేశారు. ఇప్పుడు ఆ ఛాన్స్ మృణాల్ ఠాకూర్ కి వచ్చింది. మరి ఈ సినిమాతో నైనా కం బ్యాక్ ఇస్తుందా? ఒకవేళ ఈ సినిమా బెడిసి కొడితే ఇక బుట్ట సర్దాల్సిందేనా ? అనే అనుమానాలు కూడా ఫిలిం ఇండస్ట్రీలో వినిపిస్తున్నాయి. మరి ఈ ఒక్క సినిమాపై ఆశలు పెట్టుకున్న మృణాల్ కి ఎలాంటి ఫలితం లభిస్తుందో చూడాలి.



షామా దక్షిణ ఫ్రాన్స్‌లో ఆకర్షణీయమైన జీవితాన్ని గడుపుతోంది



డియోర్ షూస్ మరియు హౌస్ ఆఫ్ CB డ్రెస్‌లో అదితి బుధతోకి అభిమానులను ఆశ్చర్యపరిచింది

# ధనుష్‌తో డేటింగ్‌పై మృణాల్ వివరణ



సెలబ్రిటీ ప్రపంచంలో ఎప్పుడు ఏం జరుగుతుందో ఎవరూ ఊహించలేరు. ఇక్కడ బంధాలు బాంధవ్యాలు ఒక వింత. నిత్యం ఏవో కొత్త కొత్త రిలేషన్ షిప్‌లు తెరపైకొస్తాయి. అంతే వేగంగా బ్రేకప్ వార్తలు వినిపిస్తాయి. అదంతా సరేకానీ.... ఇటీవల తన భార్య ఐశ్వర్య కు విడాకులిచ్చిన ధనుష్, కొద్దిరోజులుగా అందాల కథానాయిక మృణాల్ ఠాకూర్ తో ప్రేమలో ఉన్నాడని కథనాలొస్తున్నాయి.

ఆ ఇద్దరూ పలుమార్లు కలుసుకోవడమే కాదు, ఒకరితో ఒకరు పబ్లిక్ లో ఎంతో రొమాంటిగ్గా సన్నిహితంగా కలిసిపోవడంతో చాలా సందేహాలు పుట్టుకొచ్చాయి. అయితే ఈ పుకార్లు విన్న ప్రతిసారీ మృణాల్ సింపుల్ గా నవ్వుకునేదానిని అని చెప్పింది. తాజా ఇంటర్వ్యూలో ధనుష్ తనకు స్నేహితుడు మాత్రమేనని మృణాల్ ధృవీకరించింది. తమపై వస్తున్న గాసిప్పులకు చాలా నవ్వుకున్నానని చెప్పింది. మా ఇద్దరి గురించి చాలా రోజులుగా వార్తలు వస్తున్నాయి... అది ఫన్నీగా అనిపించిందని మృణాల్ వ్యాఖ్యానించింది.

అంతేకాదు సన్ ఆఫ్ సర్ధార్ 2 స్క్రీనింగుకి ధనుష్ రావడానికి కారణం తాను ఆహ్వానించడమే కారణమని గుసగుసలు ఉన్నాయి. దీనిపై మృణాల్ వివరణ ఇచ్చింది. ధనుష్ ని అజయ్ దేవగన్ ఆహ్వానించాడని మృణాల్ క్లారిటీనిచ్చింది. %-%..సర్దార్ 2%-% స్క్రీనింగ్‌లో ధనుష్ ఆమె చేయి పట్టుకుని కనిపించాడు. ధనుష్ కొత్త సినిమా %-%తేరే ఇష్క్ మే%-% పార్టీకి మృణాల్ హాజరవ్వడం మరో ట్విస్టు. సంబంధం లేని పార్టీల్లో కొత్త అతిథి కనిపిస్తే ఎలా సందేహాలొస్తాయి. ఆ ఇద్దరినీ కలిపిన పార్టీలు అలాంటి డౌట్లు పుట్టించాయి. ఇక ధనుష్ తనకు స్నేహితుడు! అని స్వయంగా అంగీకరించిన మృణాల్ ఇటీవల ధనుష్ సోదరీమణులను సోషల్ మీడియాల్లో ఫాలో చేస్తోంది. ఇదంతా చూస్తుంటే ఒక కాన్ సీక్వెన్స్‌లా కనిపిస్తోందని నెటిజనులు కామెంట్లు చేస్తున్నారు. మొదట సాధారణ స్నేహం, తర్వాత కుటుంబీకులతో స్నేహం, ఆ తర్వాత ఇంకేదైనా జరగొచ్చు! అంటూ సోషల్ మీడియాల్లో కామెంట్లు పెడుతున్నారు. అయితే ఇప్పటికి ఫన్నీ అంటూ మృణాల్ కొట్టి పారేస్తున్నా కానీ, ఆ ఇద్దరి మధ్యా ఏం జరుగుతోందో కాస్త ఆగితే క్లారిటీ వచ్చేస్తుందని భావిస్తున్నారు.